ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -145 పేజీలు - 08 వెల - 04/- శుక్రవారం14 మార్చి 2025

# ప్రతి ఇంటిలో సౌర వెలుగులు



## వచ్చే నాలుగేళ్లు విద్యుత్ చార్జీలు పెంచం

## అసెంబ్లీలో సీఎం చంద్రబాబు స్పష్టీకరణ

- గత ఐదేళ్లూ కమీషన్ల కోసమే విద్యుత్ కొనుగోళ్లు
- ఆ భారం ప్రజలపై వేసి భారీగా బాదుడు
- వివిధ చార్జీల పేరిట 32 వేల కోట్ల వడ్డింపు
- ప్రాజెక్టుల జాప్యం, అనాలోచిత నిర్ణయాలు..
- తొమ్మిది నెలల్లోనే పరిస్థితిని గాడిన పెట్టాం
- యూనిట్ ధర 5.16 నుంచి 4.80కు తెస్తాం
- ఇంధన రంగంలోకి రానున్న 10 లక్షల కోట్లు

**యూనిట్ ధర 5.16 నుంచి 4.80కు తెస్తాం**



అమరావతి, **మార్చి 13ఆంధ్ర ప్రగతి:** రాష్ట్రంలో విద్యుత్ రంగానికి గత ఐదేళ్లలో చీకట్లు ముసిరాయని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. తాము తొమ్మిది నెలల్లోనే పరిస్థితిని గాడిన పెట్టామని, ప్రతి ఇంటి నుంచీ విద్యుత్ ఉత్పత్తి చేసి ప్రజలకు ఆదాయ వనరుగా మార్చనున్నామని తెలిపారు. గురువారం శాసనసభలో విద్యుత్ రంగంపై జరిగిన లఘు చర్చలో చంద్రబాబు ప్రసంగించారు. "గత వైసీపీ ప్రభుత్వ తప్పుడు నిర్ణయాలు, ఒక వ్యక్తి(జగన్) మూర?పు చర్యల వల్ల రాష్ట్ర విద్యుత్ రంగంపై వేల కోట్ల రూపాయల భారం పడింది. ప్రజలు విద్యుత్ బిల్లులు ముట్టుకుంటే షాక్ కొట్టేలా తొమ్మిది సార్లు ధరలు పెంచిన ఘనత వైసీపీ ప్రభుత్వానికే దక్కింది. మిగతాది 2లో...



# తెలంగాణలో భారత్ సమ్మిట్

### ఒబామా లాంటి ప్రముఖుల హాజరు
### 60దేశాల ప్రతినిధులకు ఆహ్వానం
### కేంద్రాన్ని అనుమతి కోరాం: రేవంత్ రెడ్డి

న్యూఢిల్లీ, **మార్చి 13ఆంధ్ర ప్రగతి:** తెలంగాణలో 'భారత్ సమ్మిట్' పేరిట ఓ కార్యక్రమం నిర్వహిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సుమారు 60 దేశాల నుంచి ప్రతినిధులను ఆహ్వానిస్తున్నామన్నారు. ఈ సమ్మిట్‌కు అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా తదితరులు హాజరయ్యే అవకాశముందని చెప్పారు. భారత్ సమ్మిట్‌కు కేంద్ర ప్రభుత్వం క్లియరెన్స్ ఇవ్వాల్సి ఉంటుందని.. ఆ విషయంపైనే విదేశాంగ మంత్రి జైశంకర్‌ను కలుస్తున్నట్లు సీఎం తెలిపారు. రాష్ట్రంలో 'మిస్ వరల్డ్' పోటీలు జరగనున్నాయని.. నెలరోజుల పాటు దీనికి సంబంధించిన కార్యక్రమాలు ఉంటాయన్నారు. మిగతాది 2లో...

# ఆర్‌వోఆర్ సవరణ బిల్లుకు

### శాసనసభ ఆమోదం



అమరావతి, **మార్చి 13ఆంధ్ర ప్రగతి:** ఆంధ్రప్రదేశ్ భూ హక్కులు, పట్టాదారు పాస్‌పుస్తకాల సవరణ బిల్లు-2025కు శాసనసభ ఆమోదం తెలిపింది. అప్పిలేట్ అధికారాలను డీఆర్‌వోల నుంచి ఆర్డీవోలకు బదిలీ చేస్తూ ప్రతిపాదించిన ఈ ఆర్‌వోఆర్ చట్ట సవరణ బిల్లును రాష్ట్ర రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ గురువారం శాసనసభలో ప్రవేశపెట్టగా.. దీనిపై ఎలాంటి చర్చ లేకుండానే సభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది.

# 2 లక్షల మందికి మైక్రోసాఫ్ట్ శిక్షణ

## మంత్రి లోకేశ్ సమక్షంలో మైక్రోసాఫ్ట్‌తో ఎస్‌డీసీ ఒప్పందం



అమరావతి, **మార్చి 13ఆంధ్ర ప్రగతి:** కృత్రిమ మేధ(ఏఐ) నైపుణ్యాభివృద్ధిలో రెండు లక్షల మంది యువతకు ఏపీ స్కిల్ డెవల్‌పమెంట్ కార్పొరేషన్ (ఎస్‌డీసీ) ద్వారా మైక్రోసాఫ్ట్ సంస్థ శిక్షణ ఇవ్వనుంది. గురువారం వెలగపూడి సచివాలయంలో మంత్రి లోకేశ్ సమక్షంలో మైక్రోసాఫ్ట్, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థల మధ్య ఈ మేరకు అవగాహన ఒప్పందం కుదిరింది. వృత్తి విద్య, ప్రాథమికోన్నత పాఠశాలల విద్యార్థులు, యువతలో ఏఐ, అధునాతన సాంకేతిక పరిజ్ఞానంలో ప్రాథమిక నైపుణ్యాలను పెంపొందించి... రాష్ట్రంలో ఐటీ ఆధారిత, ఇతర పరిశ్రమలకు అవసరమైన సిబ్బందిని తయారు చేయడం ఈ ఒప్పందం ముఖ్య ఉద్దేశమని అధికారులు వివరించారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ... అంతర్జాతీయంగా ఏఐ, అధునాతన టెక్నాలజీల్లో వస్తున్న అవకాశాలను అందిపుచ్చుకొని ఉద్యోగావకాశాలను దక్కించుకునేలా మైక్రోసాఫ్ట్ శిక్షణ ఇస్తుందన్నారు. రాష్ట్రంలో 50శాతం గ్రామీణ ఇంజనీరింగ్ కళాశాలల్లో 500 మంది అధ్యాపకులు, పది వేల మంది ఇంజనీరింగ్ విద్యార్థులకు ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్‌పై మైక్రోసాఫ్ట్ శిక్షణ ఇస్తుందన్నారు. మిగతాది 2లో...



# రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా కూటమి పాలన

### గవర్నర్ జోక్యం చేసుకుని చర్యలు తీసుకోవాలి
### గవర్నర్ నజీర్‌ను కలిసి విన్నవించిన వైకాపా నేతలు

విజయవాడ, **మార్చి 13ఆంధ్ర ప్రగతి:** రాష్ట్రంలో రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా కూటమి పాలన సాగుతున్న నేపథ్యంలో తక్షణం గవర్నర్ జోక్యం చేసుకోవాలని వైకాపా కోరింది. ఈ మేరకు రాష్ట్రంలో నెలకొన్న తాజా పరిణామాలపై రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను వైఎస్సార్‌సీపీ ప్రతినిధి బృందం రాజ్‌భవన్‌లో కలిసి వినతిపత్రం సమర్పించింది. అనంతరం రాజ్‌భవన్ బయట పలువురు మాజీ మంత్రులు, వైఎస్సార్‌సీపీ నేతలతో కలిసి శాసనమండలి ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ మీడియాతో మాట్లాడారు. మిగతాది 2లో...

# నేడు జనసేన విజయకేతన సభ

## భారీగా ఏర్పాట్లు చేసిన పార్టీనేతలు

### దగ్గరుండి పర్యవేక్షించిన మంత్రి నాదెండ్ల




కాకినాడ, **మార్చి 13ఆంధ్ర ప్రగతి:** జనసేన 12వ ఆవిర్భావ దినోత్సవ సభను శుక్రవారం పిఠాపురంలో జరుగనుంది. దీనికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. అంచనాలకు మించి విజయవంతం చేసేందుకు ఆ పార్టీ ఎక్కడికక్కడ పక్కా ఏర్పాట్లు చేసారు. పిఠాపురం నియోజకవర్గంలోని చిత్రాడలోని ఓ ప్రైవేటు లేఅవుట్‌లో రెండు లక్షల మంది కూర్చునేలా ఏర్పాట్లు సిద్ధంచేస్తోంది. రాష్ట్రంతోపాటు తెలంగాణ, బెంగళూరు, చెన్నై తదితర రాష్ట్రాల నుంచి లక్షల మంది సభకు వస్తారని అంచనా. దీంతో స్వయంగా మంత్రి నాదెండ్ల మనోహర్ కాకినాడ లోనే మకాం వేసి ఏర్పాట్లు పర్యవేక్షించారు. సభకు వచ్చే వీరికి ఎక్కడా ఏ ఇబ్బంది ఎదురు కాకుండా వేలాదిమంది పోలీసులు, అంబులెన్స్‌లు, భోజన వసతి కల్పిస్తున్నారు. మిగతాది 2లో...



# నాగబాబు, బీద రవిచంద్ర సహా ఎమ్మెల్సీలుగా ఐదుగురు ఏకగ్రీవం

### టీడీపీ నుండి ముగ్గురు నామినేషన్లు
### బీజేపీ నుండి సోము వీర్రాజు, జనసేన నుండి నాగబాబు నామినేషన్లు
### ఏకగ్రీవమైనట్లు ప్రకటించిన రిటర్నింగ్ అధికారి

**మార్చి 13ఆంధ్ర ప్రగతి:** ఆంధ్రప్రదేశ్ ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు ఐదు నామినేషన్లు మాత్రమే దాఖలు కావడంతో ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు సాయంత్రంతో ముగిసింది. టీడీపీ నుండి ముగ్గురు, జనసేన, బీజేపీ నుండి ఒక్కొక్కరు చొప్పున నామినేషన్లు దాఖలు చేశారు. మిగతాది 2లో...

### వర్సిటీల్లో తప్పు చేయాలంటే

# భయం పుట్టాలి

### ఆంధ్రావర్సిటీ అక్రమాలపై విచారణకు ఆదేశించాం

అసెంబ్లీలో గత విసి అక్రమాలపై సభ్యులు ప్రశ్నలు

పూర్తిస్థాయి విచారణ చేపట్టామని లోకేశ్



2లో

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# నేడు జనసేన విజయకేతన సభ



(మొదటి పేజీ తరువాయి)
ఉమ్మ డి తూర్పుగోదావరి జిల్లా రాజకీయంగా సెంటిమెంట్‌గా మారిన నేపథ్యంలో ఇక్కడి నుంచే తన విజయకేతన సభను నిర్వహించాలని నిర్ణయించింది. దీంతో పవన్ సైతం సభావేదికకు విజయకేతన సభ అని స్వయంగా నామకరణం చేశారు. అలాగే సభకు మూడు ప్రవేశ ద్వారా లు ఏర్పాటుచేయగా, వాటికి పిఠాపురం రాజా శ్రీరాజా సూర్యారావు బహుదూర్, విద్యాదాత మల్లాడి సత్యలింగం నాయకర్, అపర అన్న పూర్ణ డొక్కా సీతమ్మల పేర్లు పెట్టడం ద్వారా ఉమ్మడి జిల్లాకు తగిన ప్రాధాన్యం కల్పించారు. రాజకీయంగా ఇన్నేళ్లల్లో ఎన్నో ఆటుపోట్లను చూసిన జనసేనకు 2024 ఎన్నికలు కనివినీ ఎరుగని విజయాన్ని కట్టబెట్టడం, తొలిసారి అధికారంలోకి రావడంతో సాకారమైన కలను అచ్చొచ్చిన గోదావరి జిల్లా నుంచే పంచుకోవాలనే ఉద్దేశంతో ఇక్కడే సభ నిర్వహిస్తున్నారు. దీంతో ఇప్పుడు రాష్ట్రంలో అందరి దృష్టి పిఠాపురంపైనే పడింది. తనకు రాజకీయంగా అండగా నిలబడుతోన్న గోదావరి జిల్లాలోని పిఠాపురం నుంచే 2024లో బరిలోకి దిగారు. అఖండ మెజార్టీతో విజయం సాధించి తొలి సారి ఎమ్మెల్యేగా గెలిచి డిప్యూటీ సీఎం అయ్యా రు. ఈ నేపథ్యంలో రాజకీయంగా తిరుగులేని విజయం సాధించిపెట్టడంతో గోదావరి జిల్లా పై మరింత ప్రేమతో ఇక్కడి నుంచే తన విజయ ప్రస్థానం పంచుకోవాలని పవన్ భావిస్తు న్నారు. అటు సభలో పిఠాపురంలో తనను గెలి పించిన ప్రజలకు పవన్ ధన్యవాదాలు తెలప నున్నారు. మరోపక్క సభ సాయంత్రం నాలుగు గంటలకు ప్రారంభం కానుంది. మొత్తం ఐదు గంటలపాటు కార్యక్రమాలు నిర్వహిస్తారు. పవన్‌కల్యాణ్ ప్రసంగంతో సభ ముగుస్తుంది. జనసేన పార్టీ పుట్టిందే ప్రజాసమస్యలపై పోరుకోసం. పార్టీ ఆవిర్భావం నుంచి అధికారంలోకి వచ్చిన వరకు ఇన్నేళ్లలో ఎన్నో సమ స్యలపై జనంకోసం జనసేన పోరాటాలు చేసింది. స్వయంగా పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ అనేక సమస్యలపై పోరాటాలను తూర్పు గోదావరి జిల్లా నుంచే ప్రారంబించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అరాచకాలు, అక్ర మాలపై ప్రత్యక్షంగాను, పరోక్షంగాను కదిలి అప్పటి సర్కారు వెన్నులో వణుకు పుట్టించారు. దీంతో జనం తమ సమస్యల కోసం ఎన్నోసార్లు జనసేనవైపు చూశారు. ప్రజల కోసం ప్రభుత్వాలపై ఎంత వరకు అయినా పోరాడుతుందని చేసి చూపించారు. దీంతో గడచిన అయిదేళ్లలో గోదావరి జిల్లా ప్రజల గుండెల్లో మరింతగా నాటుకుపో యింది. దీని ఫలితంగా పంచాయతీ, జడ్పీ, మున్సిపల్ ఎన్నికల్లో చిన్నచిన్న విజయాలతో జిల్లాలో తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించింది. గతేడాది అసెంబ్లీ ఎన్నికల సమయంలో జనసేనకు టీడీపీతో పొత్తు కుదరడంతో ఆ కలయిక గోదావరి జిల్లాలో ఓట్ల సునామీ సృష్టించింది.

# ప్రతి ఇంటిలో సౌర వెలుగులు

(మొదటి పేజీ తరువాయి)
వృథా తగ్గించి, ఉత్పత్తి పెంచి నాణ్యమైన విద్యుత్ రైతులకు పగటి పూట తొమ్మిది గంటలు ఇస్తున్నాం. ఇంధన రంగంలో పది లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు సాధించనున్నాం. రాబోయే నాలుగేళ్లలో విద్యుత్ చార్జీలు పెంచబోమని ప్రజలకు మాటిస్తున్నాను." అని చంద్రబాబు తెలిపారు. ఇంకా ఆయన ఏమన్నారంటే..

**కరెంటు స్వాపింగ్‌కు శ్రీకారం**

"ప్రజలనే విద్యుత్ ఉత్పత్తిదారులుగా తీర్చిదిద్ది కరెంటు స్వాపింగ్ విధానానికి శ్రీకారం చుడతాం. రాష్ట్రంలోని ప్రతి ఇంటిపై సోలార్ విద్యుత్ పలకలు ఏర్పాటు చేసి సొంత అవసరాలకు ఉత్పత్తి చేసుకునేలా ప్రోత్సహిస్తాం. మిగిలిన విద్యుత్‌ను ప్రభుత్వమే యూనిట్ రూ.2.09తో కొనుగోలు చేస్తుంది. ప్రభుత్వాలకు ఇప్పటి వరకూ ఎక్సైజ్, మైనింగ్, పెట్రోల్, డీజిల్ లాంటి వాటితోనే ఆదాయం అధికంగా ఉంది. ఇప్పుడు విద్యుత్ కూడా ఆదాయం తెచ్చిపెట్టబోతోంది. రాష్ట్రంలో 160గిగావాట్ల మేర పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా నిర్దేశించుకున్నాం. విద్యుత్ రంగంలో ఇప్పటికే ఐదు లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. తద్వారా 3.70లక్షల మందికి ఉద్యోగాలు వచ్చాయి."

**కొనుగోలు వ్యయం తగ్గిస్తాం**

"రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తిపై దృష్టి సారించాం. యూనిట్ కొనుగోలు ధరను 5.16రూపాయల నుంచి 4.80రూపాయలకు తగ్గిస్తాం. భూతాపం వల్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి కోసం ప్రయత్నాలు ముమ్మరం అయ్యాయి. కృష్ణపట్నం స్టేజ్ 2, వీటీపీఎస్ స్టేజ్ 5, పోలవరం హైడ్రో పవర్ లాంటి ప్రాజెక్టుల నిర్మాణంలో గత ప్రభుత్వం చేసిన జాప్యం వల్ల అదనపు భారం పడుతోంది. ఒక అసమర్థుని వల్ల రూ.62,826కోట్ల అప్పు... రూ.1,12,422 కోట్లకు పెరిగింది. ఉత్పత్తి ప్రాజెక్టులకు ప్రాధాన్యం ఇస్తున్నాం. ప్రజలపై భవిష్యత్తులో భారం పడకుండా దూరదృష్టితో వ్యవహరిస్తున్నాం. రాబోయే ఐదేళ్లలో జెన్‌కో ద్వారా మనకు అవసరమైన విద్యుత్ ఉత్పత్తి చేసుకోవడానికి 1.07 కోట్ల విలువైన ప్రాజెక్టులు పూర్తి చేయబోతున్నాం. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగంలో ఇప్పటివరకు వెనుకబడి ఉన్నాం. దీనిని అధిగమించడం కోసం రాష్ట్రంలో ప్రతి 30 కిలోమీటర్ల దూరంలో ఒక చార్జింగ్ స్టేషన్ ఏర్పాటు చేయబోతున్నాం. ట్రాన్స్ మిషన్ కెపాసిటీ పెంపునకు రూ.16,500కోట్లు ఖర్చు చేయబోతున్నాం." అని సీఎం వెల్లడించారు.

**కొరత లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా: మంత్రి గొట్టిపాటి**

పెరుగుతున్న విద్యుత్ వినియోగాన్ని దృష్టిలో పెట్టుకుని నాణ్యమైన కరెంటు సరఫరా చేసేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని ఆ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. గడిచిన తొమ్మిది నెలల్లో 40వేల కొత్త విద్యుత్ కనెక్షన్లు ఇచ్చామని, మరో పాతిక వేలు ఇవ్వబోతున్నామని చెప్పారు. విద్యుత్ రంగంపై చర్చ సందర్భంగా మాట్లాడిన సభ్యులు కళా వెంకట్రావ్, ప్రత్తిపాటి పుల్లారావు, జయ నాగేశ్వరరెడ్డి, పులివర్తి రామాంజినేయులు, వసంత కృష్ణప్రసాద్, పార్థసారథి, బండారు సత్యానందం, కాల్వ శ్రీనివాసులు సభ దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి గొట్టిపాటి బదులిచ్చారు.

# వర్సిటీల్లో తప్పు చేయాలంటే భయం పుట్టాలి

**ఆంధ్రావర్సిటీ అక్రమాలపై**
**విచారణకు ఆదేశించాం**
**అసెంబ్లీలో గత విసి అక్రమాలపై సభ్యులు ప్రశ్నలు**
**పూర్తిస్థాయి విచారణ చేపట్టామని లోకేశ్ హామీ**



అమరావతి **మార్చి 13ఆంధ్ర ప్రగతి:**
వర్సిటీల్లో తప్పు చేయాలంటేనే భయపడేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు ఉంటాయని మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఆంధ్రా యూనివర్సిటీ అక్రమాలపై అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో చర్చ జరిగింది. వైకాపా ప్రభుత్వ హయాంలో అనేక అక్రమాలు జరిగాయని తెదేపా, భాజపా, జనసేన ఎమ్మెల్యేలు సభ దృష్టికి తీసుకొచ్చారు. ఈ అంశంపై తెదేపా ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాస్, వెలగపూడి రామకృష్ణబాబు, గణబాబు, జనసేన ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ మాట్లాడారు. అనంతరం మంత్రి లోకేశ్ వారికి సమాధానమిచ్చారు. ఏయూలో అక్రమాలపై విజిలెన్స్ విచారణ జరిపిస్తామని స్పష్టం చేశారు. ఇన్‌ఛార్జ్ వీసీ ఇప్పటికే విచారణకు ఆదేశించారన్నారు. ఆ విచారణ నివేదిక రాగానే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. అంతకుముందు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై 9 నెలలు అవుతున్నా ఇంకా ఉపేక్షించడం తగదన్నారు. నిర్దిష్ట కాలపరిమితితో విచారణను వేగవంతం చేయాలని ఆయన కోరారు. మరో ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ.. గతంలో వీసీగా పనిచేసిన ప్రసాదరెడ్డి వైకాపా అధ్యక్షుడి తరహాలో వ్యవహరించారని ఆరోపించారు. ఎంతో పేరున్న ఏయూను రాజకీయ వేదికలా ఆయన మార్చారని ఆక్షేపించారు. ఇతర వర్సిటీల ప్రక్షాళన కూడా జరగాలని జనసేన ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ కోరారు. ఆంధ్రా యూనివర్సిటీ అంటే అందరికీ ఒక సెంటిమెంటుతో కూడుకున్నదని, బ్యాంక్ ఆఫ్ అమెరికా ఛైర్మన్, జీఎమ్మార్ అధినేత ఏయూలో చదువుకుని వచ్చిన వారేనని, ఏయూ ప్రపంచంలోనే టాప్ 100లో ఉండాలని సిఎం చంద్రబాబు భావించారని విద్య,ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ (ఓతినితిబిసఎ ఔజీసజీ ఒనీ.బఠ) అన్నారు. గురువారం అసెంబ్లీలో ప్రశ్నోత్తర సమయంలో ఆయన మాట్లాడుతూ.. ఏయూ టాప్‌లో ఉండాలనే ఉద్దేశంతో ఐఐటి కరఖ్ పూర్ ప్రొఫెసర్ రాజశేఖర్‌ను ఏయూ వీసీగా నియమించామన్నారు. మాజీ సిఎం జగన్ విశాఖపట్నం వస్తే పిల్లలను రోడ్డుపైకి తెచ్చి స్వాగతం పలికించుకునేవారని, రూసా గ్రాంట్స్, ఇస్రో గ్రాంట్‌ను దుర్వినియోగం చేశారని మంత్రి లోకేష్ విమర్శించారు. మాజీ వీసీ ప్రసాదరెడ్డి రూలింగ్ పార్టీకి అనుకూలంగా ప్రచారం చేశారని అన్నారు. దీనిపై ఇన్చార్జి వీసీ ఒక కమిటీని నియమించారని తెలిపారు. విజిలెన్స్ అకౌంట్ కూడా వేశామన్నారు. సభ డిమాండ్ మేరకు కమిటీ విచారణ జరిపి 60 రోజుల్లో రిపోర్టు ఇవ్వాలని మంత్రి లోకేష్ కమిటీని ఆదేశించారు. ఇంకోసారి పొరపాటు చేయాలంటే బయపడేటట్టు చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. ఆంధ్రా యూనివర్సిటీ ప్రమాణాలను పెంచి గతవైభవం తీసుకువస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఏయూ మాజీ వీసీ ప్రసాద్ రెడ్డిపై ఉన్న ఆరోపణల విషయంలో ఇంత వరకూ ఎలాంటి చర్యలు తీసుకోలేదని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు. ఫండ్స్ డైవర్సన్, అక్రమ నియామకాలతో ఏయూను రాజకీయ కార్యాలయంగా ఎలా మార్చారో అందరికి తెలుసునని అన్నారు. ఆంధ్ర యూనివర్సిటీ 1926లో స్థాపించబడిందని, తాను కూడా యూనివర్సిటీ పూర్వవిద్యార్థినని చెప్పారు. సెనేట్ హాలులో రాజకీయ నాయకుల పుట్టిన రోజు పార్టీలు చేశారని, అడ్మినిస్ట్రేషన్ మ్యాన్యువల్లో ఉన్నట్లు ఆయన ఫాలో అవ్వలేదని, ఇష్టానుసారం అపాయింట్మెంట్ ఇచ్చారని శ్రీనివాసరావు అన్నారు. అతనిని ప్రైవేటు కాలేజీల నుండి తెచ్చి అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా జగన్ నియమించారని, కొలిగ్స్ ఎవ్వరయినా లేట్‌గా వస్తే వారికి రూ. 25వేల్యు ÷న్ వేసేవారని అన్నారు. గతంలో గ్రాడ్యుఏట్ ఎమ్మెల్సి ఎన్నికలు అవుతుంటే ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలతో దసపల్లా హోటల్‌లో మీటింగ్ పెట్టారని అన్నారు. దీనిపై కూడా విచారణ చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చక కూడా ఇలాంటి క్రిమినల్స్ విషయంలో ఉదాసీనంగా ఉండడం తగదని అన్నారు. ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు మాట్లాడుతూ.. ఎంతో చరిత్ర కలిగిన ఆంధ్రా యూనివర్సిటీని ప్రసాద్ రెడ్డి వైసీపీ కార్యాలయంగా మార్చాడని, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు, మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో డబ్బు సంచులు మొదలుకోని అన్ని ఏయూలోనే జరిగాయన్నారు. యూజిసి రూసా నిధులు డిపిఆర్ ప్రకారం కాకుండా కోట్లది రూపాయయలు ఇష్టాను సారం నిధులు డైవర్ట్ చేశారని ఆరోపించారు. ఉద్యోగాల నుండి తొలగింపబడ్డ వ్యక్తిని బ్యూటిఫికేషన్ డీన్‌గా పెట్టి 80 లక్షల రూపాయలు దుర్వినియోగం చేశారని, యూనివర్సిటీలోని భారీ వృక్షాలను జగన్ హెలీప్యాడ్‌ల కోసం కొట్టేశారని వీటన్నింటిపై విచారణ జరపాలని ఆయన అన్నారు. ఆంధ్రా యూనివర్సిటీలో పరిశోధనలు చేస్తున్న ఎస్సీ, ఎస్టీ, బీసి విద్యార్థులను ఇబ్బందులు పెట్టారని,పేద విద్యార్థులకు యూనివర్సిటీని దూరం చేశారని, ఇంకా ప్రసాద్ రెడ్డి గురించి చెప్పాలంటే ఒక రోజు కూడా సరిపోదని.. ఆయనపై విచారణకు టైంబౌండ్ పెట్టి చర్యలు తీసుకోవాలి రామకృష్ణ బాబు డిమాండ్ చేశారు.ఆంధ్రాయూనివర్సిటీ అనగానే సర్వేపల్లి రాధాకృష్ణన్, సివిరామన్, సరోజిని నాయుడు, నీలం సంజీవరెడ్డిలు గుర్తుకు వస్తారని ఎమ్మెల్యే గణబాబు అన్నారు. నియామకం జరిగాక స్వామి భక్తితో విగ్రహం పెట్టారని, కార్పోరేషన్ ఎన్నికల్లో అభ్యర్థులకు బీఫాంలు ఏయూలో ఇచ్చారని, ఇలాంటివి మళ్లీ ఏ యూనివర్సిటీలో రాజకీయ కార్యకలాపాలు లేకుండా ఉండేలా కఠిన చర్యలు ఉండాలని అన్నారు. అన్ని ఆరోపణలపై విజిలెన్స్ విచారణ చేసి కాలపరిమితితో చర్యలు తీసుకోవాలన్నారు.

# ఎమ్మెల్సీలుగా ఐదుగురు ఏకగ్రీవం

**(మొదటి పేజీ తరువాయి)**ఏకగ్రీవం కావడంతో జనసేన తరఫున నామినేషన్ దాఖలు చేసిన కొణిదెల నాగేంద్రరావు (నాగబాబు), బీద రవిచంద్ర (టీడీపీ), బి తిరుమల నాయుడు (టీడీపీ), కావలి గ్రీష్మ (టీడీపీ), సోము వీర్రాజు (బీజేపీ) ఏకగ్రీవమైనట్లు రిటర్నింగ్ అధికారి ఆర్ వనితారావు వెల్లడించారు. అభ్యర్థులకు ధ్రువీకరణ పత్రాలు అందించారు.

# 2 లక్షల మందికి మైక్రోసాఫ్ట్ శిక్షణ

(మొదటి పేజీ తరువాయి)
గ్రామీణ ప్రాంతాల్లోని 30 ఐటీఐల్లో 30 వేలమంది విదార్థులకు డిజిటల్ ప్రొడక్టివిటీలో ఏఐ శిక్షణను అందిస్తారని తెలిపారు. రాష్ట్రంలో యూనిసెఫ్ భాగస్వామ్యంతో పాస్‌పోర్టు టు ఎర్నింగ్ 2.ఓను ప్రవేశ పెట్టేందుకు వీలుగా 40,000 మందికి, కేంద్ర కార్మిక ఉపాధి మంత్రిత్వ శాఖ సహకారంతో మరో 20,000 మందికి ఏఐ నైపుణ్యాలలో శిక్షణను ఇస్తారని లోకేశ్ వెల్లడించారు. ప్రభుత్వ పౌరసేవలను మెరుగుపరచడంతో సహా ప్రభుత్వాధికారుల్లో సామర్థ్యాలను పెంచేందుకు 50,000 మందికి 100 గంటల సేపు మైక్రోసాఫ్ట్ శిక్షణ ఇస్తుందని లోకేశ్ చెప్పారు. ఇందుకోసం ఏపీఎసఎసడీసీతో సివిల్ సర్వీసెస్ కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రామ్‌ను అమలు చేస్తారన్నారు. కార్యక్రమంలో ఏపీఎసఎసడీసీ ఎండీ గణేశ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ డ్కెరెక్టర్ దినేశ్‌కుమార్, మైక్రోసాఫ్ట్ సౌత్ హెడ్ ఫర్ గవర్నమెంట్ బిజినెస్ దినేశ్ కనకమేడల, మైక్రోసాఫ్ట్ ఇండియా సౌత్ ఏసియా డైరెక్టర్ సందీప్ బంద్వేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో 'భారత్ సమ్మిట్'

(మొదటి పేజీ తరువాయి)
దీనికోసం రెండు రోజుల్లో అధికారులతో కమిటీని ఏర్పాటు చేస్తామని చెప్పారు .విదేశాంగ మంత్రి జైశంకర్‌ను కలిసేందుకు ఢిల్లీ చేరుకున్న సందర్భంగా సీఎం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడారు. గాంధీ కుటుంబంతో తనకు మంచి అనుబంధముందని.. ఫొటోలు దిగి చూపించుకోవాల్సిన అవసరం లేదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తానెవరో తెలియకుండానే పీసీసీ అధ్యక్షుడు, సీఎం పదవులకు ఎంపిక చేస్తారా? అని ప్రశ్నించారు. ఎవరి ట్రాప్‌లోనూ తాను పడనన్నారు. ప్రతిపక్ష నేత కేసీఆర్ గవర్నర్ ప్రసంగానికి రావడం కాదని.. అసెంబ్లీలో చర్చకు హాజరుకావాలన్నారు. డీలిమిటేషన్.. లిమిటేషన్ ఫర్ సౌత్ అని సీఎం వ్యాఖ్యానించారు. రాష్ట్రానికి రావాల్సిన వాటిపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పట్టించుకోవడం లేదన్నారు. ఆయా అంశాలు సాధించుకురావాలనే ఆయన్ను ప్రశ్నిస్తున్నట్లు చెప్పారు. కిషన్ రెడ్డి కేంద్ర మంత్రిగా ఉన్నారు కాబట్టే రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులు సాధించుకొని రావాలని తాను ప్రశ్నిస్తున్నానని చెప్పారు. మిగతా రాష్ట్రాల కేంద్ర మంత్రులు వారి స్టేట్స్ కు కావాల్సినవి సాధించుకుంటున్నారని చెప్పారు. కిషన్ రెడ్డి మాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. తాను ప్రధానిని ఆరు గ్యారెంటీలు అడగడం లేదని, రీజినల్ రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన అడుగుతున్నానని చెప్పారు. కేంద్రం నుంచి రావాల్సిన ప్రాజెక్టులపై విన్నవిస్తున్నట్టు చెప్పారు. మెట్రోకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపితే పనులు మొదలవుతాయని అన్నారు. మెట్రో విస్తరణ హైదరాబాద్ కు గేమ్ చేంజర్ గా మారనుందని అన్నారు.
పదేండ్లలో కేసీఆర్ ఒక్క పాలసీ కూడా తేలేదని, తాను చేసినన్ని ఎవరూ చేయలేదని అన్నారు. నిరుద్యోగాన్ని 8.8 శాతం నుంచి 6.2శాతానికి తగ్గించగలిగానని అన్నారు. 2.2 లక్షల కోట్ల పెట్టుబడులు తెలంగాణకి తెచ్చామని వివరించారు. పన్ను వసూళ్ల లో తెలంగాణ ముందంజలో ఉందన్నారు. రైతుల పొలాలు ఎండిపోతుంటే, టన్నెల్ లో ప్రాణాలు పోతుంటే, ప్రజలు కష్టాల్లో ఉంటే బిఆర్ఎస్ నేతలు డ్యాన్సులు వేస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# జగన్‌తో పిన్నెల్లి గ్రామస్థుల భేటీ

## వారికి అండగా ఉంటామని హామీ



తాడేపల్లి **మార్చి 13ఆంధ్ర ప్రగతి:** గ్రామ బహిష్కరణకు గురైన బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని వైయస్ జగన్ హామీ ఇచ్చారు. వైసీపీ సానుభూతిపరులన్న కారణంతో గ్రామం నుంచి బహిష్కరించారని.. గ్రామంలోకి వస్తే చంపేస్తామని కూటమి నేతలు బెదిరిస్తున్నారని బాధిత కుటుంబ సభ్యులు జగన్‌కు చెప్పుకున్నారు. ఈ సందర్భంగా వారికి అండగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉంటుందని జగన్ భరోసానిచ్చారు.తాడేపల్లి వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఆ పార్టీ అధినేత వైయస్ జగన్‌ను గురజాల నియోజకవర్గం మాచవరం మండలం పిన్నెల్లి గ్రామస్తులు కలిశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే.. దాదాపు 400 వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరుల కుటుంబాలపై గ్రామ బహిష్కరణ వేటు వేసింది. బహిష్కరణకు గురైన కుటుంబాలు మైనారిటీ, ఎస్సీ, బీసీలకు చెందినవే కావడం గమనార్హం. గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో పిన్నెల్లి గ్రామస్తులు వైయస్ జగన్‌ను కలిశారు. వీరితో పాటు తురకపాలెం, మాదెనపాడు, చెన్నాయపాలెం గ్రామాలకు చెందిన మరికొంత మంది కూడా జగన్‌ను కలిశారు. పిన్నెల్లి గ్రామ బహిష్కరణ విషయంపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ న్యాయపరంగా హైకోర్టులో కూడా పోరాడుతుంది. వచ్చే రెండు నెలల్లో ఛలో పిన్నెల్లి కార్యక్రమానికి ఆపార్టీ సిద్ధమవుతుందని సమాచారం.

# రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా కూటమి పాలన

(మొదటి పేజీ తరువాయి)
ఇటీవల గంగాధర నెల్లూరులో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ అన్ని పనులు తెలుగుదేశం వారికే చేయాలి.. వైఎస్సార్‌సీపీ వారికి ఏ పనీ చేయకూడదు.. అలా చేస్తే పాముకు పాలుపోసినట్లేనంటూ చేసిన తీవ్ర వ్యాఖ్యలను గవర్నర్ దృష్టికి తీసుకువచ్చామని తెలిపారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసే సందర్భంలో ఎటువంటి వివక్ష లేకుండా ప్రజలందరికీ సమదృష్టితో పాలనను అందిస్తానంటూ రాజ్యాంగంపై ప్రమాణం చేసిన చంద్రబాబు, దానికి విరుద్ధంగా చేసిన వ్యాఖ్యలపై తక్షణం గవర్నర్ చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి ప్రజాస్వామిక స్ఫూర్తికి వ్యతిరేకంగా పాలన సాగిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వంలో సంక్షేమాన్ని అందుకునే లబ్దిదారులకు పార్టీలు, వర్గాలు ఉండవని అన్నారు. ప్రభుత్వం నిర్ధేశిరచిన ప్రమాణాలతో అర్హతను బట్టి పథకాలను వర్తింపచేస్తారని, కానీ చంద్రబాబు మాత్రం ఒక వర్గానికి మాత్రమే మేలు చేయాలని, కొందరి పట్ల వివక్ష చూపించాలంటూ చేసిన వ్యాఖ్యలు దారుణమని అన్నారు. స్వాతంత్రం వచ్చిన తరువాత ఇప్పటి వరకు ఏ రాజకీయ నాయకుడు చంద్రబాబులా మాట్లాడలేదన్నారు. రాష్ట్రంలోని ఏ రాజకీయపార్టీ అయినా వారి సిద్దాంతాలు, విధానాల ప్రకారం పనిచేస్తుందని, రాష్ట్రంలోని మొత్తం ప్రజలకు మేలు చేసేలా పనిచేయాలన్నదే వారి లక్ష్యంగా పెట్టుకుంటారని అన్నారు. ఏ పార్టీ అయినా వ్యక్తిగత ఏజెండాతో పనిచేయవని, కానీ ముఖ్యమంత్రి పదవిలో ఉన్న చంద్రబాబు దానికి భిన్నంగా చేసిన వ్యాఖ్యలు, ఆయన అనుసరిస్తున్న విధానాలపై తక్షణం స్పందించాలని గవర్నర్‌ను కోరామని తెలిపారు. సామాన్యుల అవసరాలకు కూడా రాజకీయ పార్టీ రంగు పులమడం దారుణమన్నారు. ప్రతిపక్ష పార్టీగా ప్రజల ప్రయోజనాల కోసమే వైఎస్సార్‌సీపీ.. ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తూనే ఉంటుందని స్పష్టం చేశారు. ఈ ప్రభుత్వ మెడలు వంచి ప్రజలకు ప్రయోజనాలు కలిగించేలా వ్యవహరిస్తామని తెలిపారు. రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా యాక్టివీస్ట్‌లు, చివరికి జర్నలిస్ట్‌లపైన కూడా తప్పుడు కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిని కూడా గవర్నర్ దృష్టికి తీసుకువచ్చామని బొత్స సత్యనారాయణ తెలిపారు. గవర్నర్‌ను కలిసిన వారిలో మాజీ మంత్రులు వెల్లంపల్లి శ్రీనివాసరావు, మేరుగు నాగార్జున, విడదల రజనీ, కారుమూరు వెంకట నాగేశ్వరరావు, విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, గుంటూరు మేయర్ కావటి మనోహర్ నాయుడు వున్నారు.

# పాణ్యం సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.







ఆంధ్ర ప్రగతి పాణ్యం/నంద్యాల మార్చి 13: రాష్ట్ర ప్రభుత్వం వైద్యానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్న నేపథ్యంలో రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ జిల్లా జి. రాజకుమారి వైద్యాధికారులను ఆదేశించారు. గురువారం పాణ్యం సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేస్తూ అక్కడ సిబ్బంది పనితీరు, అందుబాటులో ఉన్న సౌకర్యాలు, రోగుల సదుపాయాల గురించి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ సామాజిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ల నైట్ డ్యూటీలు రోస్టర్ రిజిస్టర్ ప్రకారం షిఫ్ట్ పద్ధతిలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. నెలకు ఎన్ని డెలివరీలు జరుగుతున్నాయి? ఇందులో సాధారణమైనవి, ఎన్ని, సిజేరియన్ వి ఎన్ని జరుగుతున్నాయని వివరాలు అడిగి తెలుసుకుంటూ ఎందుకు సిజేరియన్ డెలివరీలే అధికంగా జరుగుతున్నాయని కలెక్టర్ వైద్యాధికారులను ప్రశ్నించారు. అటెండెన్స్ రిజిస్టర్ చెక్ చేస్తూ సిహెచ్సిలో నలుగురు డాక్టర్లు ఉండాల్సి ఉండగా ఒక అనస్తీసియా డాక్టరే విధులు నిర్వహిస్తున్నారని మిగిలిన డాక్టర్లు ఎక్కడ అని కలెక్టర్ ప్రశ్నించగా ఒకరు నైట్ డ్యూటీ చేశారని, మరొకరు ట్రైనింగ్ కు వెళ్లారని వైద్య సిబ్బంది కలెక్టర్ కు నివేదించారు. ఆసుపత్రిలో రోగులకు వైద్య సేవలు అందించాల్సిన సమయంలో ట్రైనింగ్ ఎందుకు వెళ్లారని సంజాయిషీ ఇవ్వాల్సిందిగా డిసిహెచ్ఎస్ ను కలెక్టర్ ఆదేశించారు. ఆస్పత్రిలో వైద్యసేవల కోసం వచ్చిన రోగులతో ఆస్పత్రిలో అందిస్తున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈఈ హాస్పిటల్ ఆన్లైన్ రిజిస్టర్లు, ఫార్మసీ రికార్డ్స్, డెలివరీ రిజిస్టర్, లేబరేటరీ తదిత రికార్డులను కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా స్టాక్ పూర్తికాక ముందే ఇండెంట్ చేసి మందులను తెప్పించుకోవాలన్నారు. గర్భిణీల వివరాలను ఆన్లైన్లో



నమోదు చేయాలని సూచించారు. ఆసుపత్రిలో అంతర్గత రోడ్లు, లైటింగ్ లేదని రోగులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా త్వరలోనే మంజూరు చేయిస్తామని కలెక్టర్ తెలిపారు. అనంతరం పాణ్యం ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణాన్ని తనిఖీ చేస్తూ సదుపాయాల గురించి ప్రయాణికులను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట పాణ్యం తాసిల్దార్ నరేంద్రనాథ్ రెడ్డి, ఎంపీడీఓ తదితర అధికారులు పాల్గొన్నారు.

# గృహ నిర్మాణ లబ్ధిదారులకు అదనపు ఆర్థిక సహాయం గురించి తెలియజేయండి.

**-ఎస్సీ, బీసీ లబ్ధిదారులకు రూ.50 వేలు, ఎస్టి లబ్ధిదారులకు 75 వేలు, పివిటీజీలకు లక్ష రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం.**

**-ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వార్డ్ అమెనిటీ సెక్రటరీలను ఆదేశించిన జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల, మార్చి 13: గృహ నిర్మాణ లబ్ధిదారులకు ఈ నెల 15వ తేదీ నుంచి 23వ తేదీ వరకు ప్రతి లబ్ధిదారుని ఇంటింటికి వెళ్లి అదనపు ఆర్థిక సహాయం గురించి తెలియజేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వార్డ్ అమెనిటీ సెక్రటరీలను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హౌసింగ్ ఇంజనీర్లు సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వార్డ్ అమెనిటీ సెక్రటరీలతో సమావేశం నిర్వహించారు. హౌసింగ్ ఈఈ శ్రీహరి గోపాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఈ నెల 15వ తేదీ నుంచి 23వ తేదీ వరకు ప్రతి లబ్ధిదారుని ఇంటికి వెళ్లి గృహ నిర్మాణ అదనపు ఆర్థిక సహాయం గురించి తెలియజేయాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వార్డ్ అమెనిటీ సెక్రటరీలను ఆదేశించారు. సర్వే సిబ్బంది సంబంధిత లాగిన్ లో వివరాలు పొందుపరిచి లబ్ధిదారులతో జియో టాగింగ్ చేసి అప్ లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు. ప్రధానమంత్రి





ఆవాస్ యోజన 1.0 గ్రామీణ, పట్టణ గృహ నిర్మాణాల కింద 21,711 గృహాలు మంజూరయ్యాయని కలెక్టర్ తెలిపారు. లబ్ధిదారులకు గతంలో ఒక యూనిట్ కి 1.80 లక్షల రూపాయలు వచ్చేదన్నారు. వీటికి అదనంగా ఎస్సీ, బీసీ లబ్ధిదారులకు రూ.50 వేలు, ఎస్టీ లబ్ధిదారులకు 75 వేల రూపాయలు, పివిటీజీలకు లక్ష రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నారన్నారు. ఎస్సీ, బీసీ లబ్ధిదారులకు రూ.50 వేలు పెంపకం చేయడం జరిగిందని, ఇంతకుముందు యూనిట్ ధర 1.80 లక్షలతో కలిపి 2.30 లక్షల రూపాయలు ఒక యూనిట్ కి వస్తుందన్నారు. అలాగే ఎస్టీ లబ్ధిదారులకు 75 వేల రూపాయలు పెంపకం చేయడం జరగగా, ఇంతకుముందు యూనిట్ ధర 1.80 లక్షలతో కలిపి 2.55 లక్షల రూపాయలు ఒక యూనిట్ కి వస్తుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సంబంధించి గృహాలు నిర్మించుకునే 21,910 మంది లబ్ధిదారులకు 114.24 కోట్ల రూపాయల అదనపు సాయం అందుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ ఏడాది జూన్ నాటికి 7069 గృహాలు పూర్తిచేయాలని లక్ష్యంలో భాగంగా ప్రతి రోజు పత్తి మండలంలో మూడు గృహాలు చొప్పున లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ మేర పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పీఎం జన్మన్ కింద ఆత్మకూరు, ఆళ్లగడ్డ, నందికొట్కూరు, పాణ్యంలోని చెంచుగూడేలలో 527 గృహాలు నిర్మించాల్సి ఉందని అందుకు యూనిట్ విలువ 2.29 లక్షల రూపాయలకు అదనంగా మరో లక్ష రూపాయలు అదనపు సాయం అందుతుందని కలెక్టర్ తెలిపారు.

# పెండింగ్ లో ఉన్న పెనాల్టీ కేసులను త్వరితగతిన పరిష్కరించండి.

**-జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల, మార్చి 13: సమాచార హక్కు చట్టం -2005 కు సంబంధించి పెండింగ్ లో ఉన్న పెనాల్టీ కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకునే అంశంపై జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్ అన్ని శాఖల జిల్లా అధికారులకు అవగాహన కల్పించారు. గురువారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో సమాచార హక్కు చట్టం-2005 పై డిఆర్ఓ జిల్లా అధికారులకు అవగాహన కల్పించే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఎఓ రవి కుమార్, సి-సెక్షన్ సూపరింటెండెంట్ శుభకర్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ




సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి డి. రామునాయక్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం-2005కు సంబంధించి పెండింగ్ లో ఉన్న పెనాల్టీ కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రతి కార్యాలయంలో 4(1)బి రిజిస్టర్ తో పాటు రిజిస్టర్ 1 %డ% 2 తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. సమాచార హక్కు చట్టం క్రింద వచ్చే దరఖాస్తులను 30 రోజులలోపు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గడువు లోపు సమాచారం ఇస్తుంటే పేజికి రూ.2/- చొప్పున వసూలు చేయాలని, ఒక వేళ గడువు దాటిన యెడల దరఖాస్తుదారుడికి ఉచితంగా సమాచారం ఇవ్వాల్సి ఉంటుందన్న విషయాన్ని అధికారులు గుర్తు ఉంచుకోవాలన్నారు. ఒకవేళ మీకు సంబంధం లేని విషయం అయితే సెక్షన్ 6(3) క్రింద సదరు అంశం మాకు సంబంధం లేదని 5 రోజులలోపు తిరిగి పంపేలా చూడాలన్నారు. అదే విధంగా సెక్షన్ 2(సి) క్రింద ప్రజా ప్రయోజనాలకు సంబంధించి ఏవైనా దరఖాస్తులు అడిగినప్పుడు సమాచారం ఇవ్వాల్సిన అవసరం లేదని, తదితర సెక్షన్లపై డిఆర్ఓ అవగాహన కల్పించారు. ప్రతి కార్యాలయంలో సమాచార హక్కు చట్టం బోర్డును తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని అందులో పిఐఓ పేరు, ఫోన్ నెంబరుతో పాటు అప్పీలేట్ అధికారి పేరు, ఫోన్ నెంబరు కూడా అందరికీ కనబడేలా డిస్ప్లే చేయాలన్నారు. అనంతరం సమాచార హక్కు చట్టం-2005 ప్రకారం ఏ సమాచారాన్ని ఇవ్వవచ్చు, ఇవ్వకూడదనే అంశాలపై కలెక్టరేట్ సిబ్బంది అవగాహన కల్పించారు.

# 8 వ జాబ్ మేళా ను ప్రారంభించిన ఎన్ఎండి ఫిరోజ్.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 13:**గ్రామీణ , పట్టణ ప్రాంతాల్లో ఉన్న నిరుద్యోగ యువతీ , యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా నంద్యాలలో 8 వ సారి జాబ్ మేళాను నిర్వహించడం జరిగిందని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ , బొమ్మల సత్రం నందు శ్రీకాంత్ రెడ్డి , ఆన్సర్ అహ్మద్ , సుబ్బన్న , మస్తాన్ వలి, హుస్సేన్ , డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్స్ శశికళ , 36 వ వార్డు టిడిపి ఇంచార్జ్ మారుతి ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాకు ముఖ్యఅతిథిగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొని జాబ్ మేళాను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ.. నంద్యాల నియోజకవర్గ మరియు చుట్టుపక్కల ప్రాంతాల నిరుద్యోగ యువతీ యువకులకు నిర్వహించిన జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. 5 కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొన్నాయని దాదాపు 230 కి పైగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయన్నారు. నిరుద్యోగులు నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదని ప్రతి నెల జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందన్నారు . 20 లక్షల ఉద్యోగాలు ఐదు సంవత్సరాలలో ఇవ్వాలనేదే తెలుగుదేశం పార్టీ ఆశయమన్నారు. ఈ ఆశయానికి అనుగుణంగా మంత్రి నారా లోకేష్ సారథ్యంలో ఖచ్చితంగా సాధిస్తామని ప్రతి నిరుద్యోగికి ఉద్యోగ అవకాశం కల్పించే బాధ్యత తీసుకుంటామన్నారు. అలాగే నాకు తెలిసిన హైదరాబాద్ కంపెనీస్ కూడా నంద్యాలకు తీసుకుని వచ్చి జాబ్ మేళా నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. అలాగే గత 7 సార్లు నిర్వహించిన జాబ్ మేళాలో 27 కంపెనీలు 1286 ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందని అందులో 542 మంది ఉద్యోగాలు పొందారని తెలియజేశారు.

# రంజాన్ మాసంలో ప్రజలకు తాగునీటి కొరతలేకుండా పని పూర్తి చేసిన ఎన్ఎండి ఫిరోజ్.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 13:**నంద్యాల పట్టణంలో టీటీడీ కళ్యాణ మండపం సమీపంలో ప్రెజర్ కారణంచేత త్రాగునీటి పైప్లైన్ లీకేజీ వల్ల ఏర్పడిన త్రాగునీటి సమస్యను త్వరితగతిన స్పందించి ఎన్ఎండి ఫిరోజ్ సమస్య పరిష్కారమయ్యేలా కృషి చేశారు ఈ సమస్య వల్ల పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో నీటి సరఫరా నిలిచిపోయి, ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు.నంద్యాల ప్రజల నుండి ఫిర్యాదులు అందుకున్న ఎన్ఎండి ఫిరోజ్ తక్షణమే స్పందించి మున్సిపల్ అధికారులతో చర్చించి పైప్లైన్ లీకేజీ పునరుద్ధరణ పనులను వెంటనే చేపట్టాలని తెలియజేశారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు మరియు ఇతర ప్రాంత ప్రజలకు త్రాగునీటి కొరత వల్ల ఎలాంటి అసౌకర్యం కలిగించకూడదని ఎన్ ఎండి ఫిరోజ్ ప్రత్యేక శ్రద్ధ వహించి స్వయంగా పైప్ లైన్ లికేజీ సైట్ వద్ద జరుగుతున్న పనులను పరిశీలించి, సాయంత్రానికి త్రాగు నీటి సరఫరా పునరుద్ధరించేలా పనులు పూర్తిచేయ్యాలని వాటర్ వర్క్స్ అధికారులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నంద్యాల మున్సిపల్ వాటర్ వర్క్స్ డిఈఈ నాగభూషణం రెడ్డి ఏఈ రవుఫ్,టీడీపీ నాయకులు కృపాకర్ ఎన్ఎండి షాకీర్, మున్సిపల్ ఫిట్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

# చాయ్ మస్తీ కేఫ్ ను ప్రారంభించిన ఎన్ఎండి ఫిరోజ్.




**ఆంధ్రప్రదేశ్ నంద్యాల మార్చి 13:**నంద్యాల పట్టణంలోని 18 వార్డు ఎన్జీవోఎస్ కాలనీలో బ్యాంక్ కోచింగ్ వెళ్లేదారిలో నూతనంగా రాచమల్ల సుస్మిల్ కుమార్, యాలూరు రవీంద్ర ఏర్పాటుచేసిన చాయ్ మస్తీ కేఫ్ ను నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ముఖ్య అతిథిగా



హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ చాయ్ మస్తీ కేఫ్ ను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని ఇక్కడ నాణ్యమైన తక్కువ ధరలతో టీ తో పాటు స్నాక్స్ కూడా అందిస్తున్నారని తెలిపారు అలాగే వీరు అంచలంచలుగా ఎదుగుతూ మరిన్ని షాప్స్ ఓపెన్ చేసి మరికొందరికి ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు అలాగే నిర్వహకులుకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాచమల్ల మహేష్, పత్తి వెంకటేశ్వర్లు, టిడిపి సీనియర్ నాయకులు రాంపల్లి రాంరెడ్డి, బ్యాంకు విశ్రాంతి అధికారులు రామకృష్ణ, నాగన్న ,దస్తగిరి, పుల్లయ్య, విశ్రాంత వెటర్నరీ డైరెక్టర్ రమణయ్య, డివిఎస్ఆర్ కృష్ణారెడ్డి ,గోపాల్ రెడ్డి ,గుద్దేటి వెంకటేశ్వర్లు 20 వార్డు టిడిపి ఇన్చార్జి సుంకన్న, చందు చలపతి ,18 వ వార్డు టిడిపి ఇన్చార్జి తోటరామయ్య, తెలుగుదేశం అభిమానులు కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాల అకాడమీ పాఠశాలలో ముందస్తు హోలీ సంబరాలు.




ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 13: నంద్యాల పట్టణంలోని పార్క్ రోడ్డు సమీపంలో గల బాల అకాడమీ పాఠశాలలో గురువారం రోజున ఘనంగా హోలీ సంబరాలను జరుపుకోవడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల కరస్పాండెంట్ ఎం.జి.వి.రవీంద్రనాథ్ ప్రిన్సిపల్ శ్రీమతి మాధవవీలత మాట్లాడుతూ హోలీ వస్తుందంటే చాలు దేశమంతా పండుగ దీపావళి తర్వాత దేశంలో అత్యంత వేడుకగా జరుపుకునే పండుగల్లో హోలీ ఒకటి ఈ పండుగను సత్యయుగం నుండి జరుపుకుంటున్నట్లు హిందూ పురాణాలు తెలుపుతున్నాయి. హోలీ అంటే అగ్ని లేదా అగ్నితో పునీతమైనది అని అర్థం. హోలీని "హోలీకా పూర్ణిమ" గా కూడా వ్యవహరిస్తారు రాక్షస రాజు హిరణ్యకశిపుడి కుమారుడు ప్రహ్లాదుడు నిత్యం విష్ణుమూర్తిని స్మరిస్తుంటాడు. దీనితో అతని సోదరి హోలీకను పిలుస్తాడు. ఆమె ప్రహ్లాదుడిని మంటల్లోకి పడవేస్తే ఆ మంటల్లో ప్రహ్లాదుడు విష్ణు మాయతో ప్రాణాలతో బయటపడి ,హోలిక రాక్షసి మాత్రం ఆ మంటల్లో పడి చనిపోతుంది. హోలీక దహనమైన రోజుని హోలీగా జరుపుకుంటాము అని పండుగ యొక్క విశిష్టతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చిన్నారులు పసుపు,కుంకుమ,గంధం లను పూసుకొని రంగు నీరు చల్లుకొని ఆనందోత్సాహంలో తేలియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎం.జి.వి. రవీంద్రనాథ్ ప్రిన్సిపల్ శ్రీమతి మాధవీలత ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పది పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి.

### -విద్యార్థులకు అట్టలు, పెన్నులు, పెన్సిల్లు పంపిణీ.



**ఆంధ్రప్రగతి మహానంది, మార్చి 13:**
పదో తరగతి విద్యార్థులు పరీక్షలు బాగా రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని తెలుగుదేశం పార్టీ నాయకురాలు గంగవరపు శశికళ కొండారెడ్డి పేర్కొన్నారు. గురువారం మహానంది మండలం గాజులపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివే పదో తరగతి విద్యార్థులకు అట్టలు, పెన్నులు, పెన్సిల్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దివంగత నేత కొండారెడ్డి జ్ఞాపకార్థంగా, విద్యార్థిని, విద్యార్థులకు అట్టలు, పెన్నులు, పెన్సిల్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. విద్యార్థులు బాగా చదివి, పదో తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలన్నారు. పరీక్ష సమయానికి అరగంట ముందే చేరుకోవాలన్నారు. పది పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించి,పాఠశాలకు, మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రవణమ్మ, మత్స్యకార సహకార సంఘం అధ్యక్షుడు పాములేటి, వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్, తదిరులు పాల్గొన్నారు.

# ఒత్తిడిని ఓడించి ఆత్మవిశ్వాసాన్ని నింపిన సందేశాత్మక శిక్షణా తరగతులు.

### -డాక్టర్ మధుసూదన్ రావు.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ మార్చి 13:** ప్రముఖ వైద్యులు, జీవిత సాఫల్య పురస్కార గ్రహీత, పుట్టుకతోనే చెవిటి మూగవారైనా ఎంతోమంది చిన్నారులకు కాం క్లియర్ ఇంప్లాంట్ సర్జరీ ద్వారా చిన్నారుల జీవితాల్లో వెలుగులు నింపిన వైద్యులు, మధుమణి నర్సింగ్ హోమ్ నిర్వాహకులు, డాక్టర్ మధుసూదన్ రావు ఆధ్వర్యంలో బాల అకాడమీలో పరీక్షలు రాయబోయే పదవ తరగతి విద్యార్థులకు సందేశాత్మక శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్. మధుసూదన్ రావు గారు మాట్లాడుతూ విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని నింపి వారు అనుకున్నటువంటి లక్ష్యాలను చేరుకునే '6-డి "ఫార్ములా, వారికి ఎదురయ్యే సమస్యలైనా 'కంట్రోల్ సి-6" వివరాలను, మరియు దిశా నిర్దేశం చేసే ప్రణాళికా రచనకు ఉపయోగపడే'3-ఆర్' ఫార్ములా




వ్యూహాలను, ఆత్మస్థైర్యంతో ఎలా ఎదగాలో చెప్పే తరంగ వేదాంత సిద్ధాంతం వంటి విషయాలను ఎంతో చైతన్యా త్మకంగా,ప్రభావవంతంగా వివరించడమే కాకుండా విద్యార్థుల్లోని భయాలను తొలగించి ,ఆలోచన శక్తిని పెంచి ,ఆత్మవిశ్వాసం నింపేలా శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాలఅకాడమీ కరస్పాండెంట్ రవీంద్రనాథ్, ప్రిన్సిపల్ మాధవీ లత, ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

# స్మశాన వాటికలోని ముళ్ళ పొదలు, జమ్ము, పిచ్చి చెట్లను తొలగించండి.

### -సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్

ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 13:
నంద్యాల మండలం సిపిఎం పార్టీ బిల్లాలాపురం గ్రామ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ప్రజా చైతన్య యాత్ర లో సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టి .రామచంద్రుడు, నంద్యాల మండల కార్యదర్శి వెన్న బాల వెంకట్, గ్రామ శాఖ కార్యదర్శి రత్నమయ్య, సభ్యులు రామయ్య , ఏలియా, రామకృష్ణ, సంజీవ రాయుడు, భాస్కర్ తో పాటు వ్యవసాయ కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిల్లాలాపురం గ్రామ ప్రజలు తమ సమస్యలను సిపిఎం నాయకులు దృష్టికి తీసుకువచ్చారు. ప్రధానంగా గ్రామంలో బీసీ, ఎస్సీ కాలనీలోడ్రైనేజీ కాలువలు లేకపోవడం వల్ల రోడ్లపై మురుగునీరు ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని, బీసీ కాలనీలో సిమెంట్ రోడ్లు పాడైపోయిన పట్టించుకోవడంలేదని, పేదలకు ఇళ్ల స్థలాల కోసం అనేక సంవత్సరాల



నుంచి అర్జీ చేస్తున్న ఇవ్వడం లేదనీ , ప్రధానంగా దళిత కాలనీలోని స్మశాన వాటికలో పొదలు, పిచ్చి చెట్లు, జమ్మూ ఎత్తుగా పెరిగిపోయి చనిపోయిన వారిని స్మశాన వాటికకు తీసుకుపోవడానికి కూడా ఇబ్బంది పడుతున్నామని దళితులు సిపిఎం నాయకుల దృష్టికి తెచ్చారు. అబ్దుల్లా స్వామి దర్గాదగ్గర డ్రైనేజీ కాలువలు, పైపులు లేకపోవడంతో రోడ్డు పైన నీళ్లు నిలబడి ప్రజలందరికీ ఇబ్బందిగా మారిందని తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి టి, రమేష్ కుమార్ మాట్లాడుతూ స్థానికంగా ప్రజా సమస్యలను తెలుసుకొని, పరిష్కారం కోసం సంబంధిత అధికారుల దృష్టికి తీసుకు వెళ్తామని అన్నారు. బిల్లాలాపురం గ్రామంలో అనేక సంవత్సరాల నుండి దళిత స్మశాన స్థలంలో విపరీతంగా ముళ్ళ చెట్లు, జమ్మూ పెరిగిపోవడంతో దహన సంస్కారాలకు గుంతలు తీసుకోవడానికి కూడా ఇబ్బంది దళితులు ఇబ్బంది పడుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్మశాన వాటికల్లోని చెట్లను తొలగించి శుభ్రం చేయించాలని, ఉపాధి హామీ పథకం ద్వారా స్మశానం చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని, బీసీ కాలనీలో అధ్వానంగా తయారైన సిమెంట్ రోడ్లను బాగు చేయాలని, ఇళ్ల స్థలాల కోసం ఇబ్బంది పడుతున్న పేదలందరికీ ఇంటి స్థలాలు మంజూరు చేయాలని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలన్నిటిని అమలు జరపాలని, రైతులకు ఇచ్చే పెట్టుబడి సహాయం వెంటనే ఇవ్వాలని కోరారు.

# టిడ్కో గృహాలలో మౌలిక వసతులు కల్పించి లబ్దిదారులకు అందించాలి.





ఆంధ్రప్రగతి నంద్యాల మార్చి 13:
నంద్యాల పట్టణంలోని ఎస్సార్ వి సి లో ఉన్న టిడ్కో గృహాలను సిపిఐ బృందం పరిశీలించడం జరిగిందని, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పి సుంకయ్య సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి జి నాగరాముడు ఏఐటీయూసీ పట్టణ అధ్యక్షులు భూమని శ్రీనివాసులు తెలిపారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు మాట్లాడుతూ నంద్యాల పట్టణంలోని అయ్యలూరు మెట్ట .ఎస్ ఆర్ వి సి .వై ఎస్ ఆర్ నగర్ లో .పదివేల మందికి టిడ్కో గృహాలు 90 శాతం పూర్తి చేసి 10% పూర్తి చేయలేక లబ్ధిదారులకు అందివ్వడంలో ప్రభుత్వం మున్సిపల్ అధికారులు విఫలమైనారు. టిడ్కో గృహాలు మొదలు పెట్టి 10 సంవత్సరములు అయినా కూడా డీడీలు కట్టిన లబ్ధిదారులకు అందివ్వ లేక పోయినారు ఒక ఎస్ ఆర్ వి సి లో ఉన్న టిడ్కో గృహాలలో 3850 గృహాలు ఉంటే కేవలం 150 మంది మాత్రమే నివాసాలు ఉంటున్నారు వారు కూడా రాత్రి అయితే బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్నారు. ఆ ప్రాంతాన్ని మేము పరిశీలించేటప్పుడు అది అడవిని తలపించే విధంగా ముళ్ళ పొదల తో నిండి ఉంది అక్కడ డ్రైనేజీ కాలువలు లేవు మంచినీటి సౌకర్యం లేదు ఈ ప్రాంతమే ఇలా ఉంది అంటే ఇంకా వైయస్సార్ నగర్ అయ్యలూర్ లో ఇంకా ఘోరంగా టిడ్కో గృహాలు ఉన్నవి ఏది ఏమైనా గత టిడిపి ప్రభుత్వంలో మొదలుపెట్టిన టిడ్కో గృహాలను ఇప్పుడు వచ్చిన మంత్రి ఫారుక్ గారు ఆ ప్రాంతాలను పరిశీలించి త్వరగా ప్రాంతాలలో మౌలిక వసతులు కల్పించి డిడిలు కట్టిన ప్రతి లబ్ధిదారులకు అందివ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రి స్వామి సిపిఐ నాయకులు సుబ్బరాయుడు చాంద్బాషా సాల మద్దిలేటి మద్దయ్య దానం తదితరులు పాల్గొన్నారు.

# పేదవారి బడ్జెట్ అనుగుణంగా నాణ్యమైన దుస్తులు,వస్తువులు.!


**-న్యూ చెన్నై షాపింగ్ శారీస్, రేడిమేడ్స్ లో.ఉగాది,రంజాన్ పండుగ ఆఫర్లు.**


**-మూడేళ్లుగా ఆదరిస్తున్న నంద్యాల ప్రజలు.**





ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 13:
సమాజంలో వ్యాపారసంస్థలు వారు చేసే దుస్తులు,వస్తువులు పేద,మధ్య,ధనిక వర్గాలకు దృష్టిలో పెట్టుకొని తయారు చేస్తారు.వ్యాపార రంగంలో సక్సెస్ సాధించాలంటే ప్రధానంగా పేద,మధ్య తరగతి ప్రజలతో పాటు ధనిక వర్గాలకు అందరి అభిరుచులకు తగ్గట్టుగా డిస్తులు,వస్తువులు అందుబాటులోకి తీసుకొచ్చి వ్యాపార రంగంలో ముందుకు సాగిపోతారు.అన్ని వర్గాలతో పాటు తక్కువ ధరలు,నాణ్యత పై దృష్టి పెట్టేవారు అధికం అయ్యారు.ప్రస్తుత సమాజంలో ఫ్రీ,చౌక ధరలు పై ప్రజలు మక్కువ చూపుతున్నారు.చిన్న,చిన్న వ్యాపారాలు,చిన్న ఉద్యోగాలు చేసేవారు పండుగ సమయాల్లో తక్కువ ధరకు దొరికే దుస్తులు,వస్తువులపై అధికంగా ఆకర్షిస్తారు.సామాన్య ప్రజలు ఆర్థిక బడ్జెట్ కు అనుగుణంగా పెద్ద,పెద్ద షాపింగ్ మాల్స్ వైపు దృష్టిపెట్టకుండ పండుగ సమయాల్లో ఏర్పాటు చేసే షాపింగ్ మాల్స్ పైనే అధికంగా దృష్టిపెడతారు.ఈ నేపథ్యంలోనే నంద్యాల ఆత్మకూరు బస్టాండ్ సమీపంలో నీ ఎన్టీఆర్ షాది ఖానాలో గత మూడేళు గా న్యూ చెన్నై షాపింగ్ శారీస్,రెడీమేడ్ వ్యాపారాన్ని ఉగాది,రంజాన్ పండుగ దినాల్లో ఏర్పాటు చేస్తున్నారు.ప్రజల అభిరుచులకు తగ్గట్టుగా తక్కువ ధరలు,నాణ్యత తో కూడిన వస్తువులను అందుబాటులోకి తీసుకొస్తున్నారు.రెండు రకాల ధరలతో ఏర్పాటు చేశారు.ఈ షాపింగ్ మాల్ లో ఏవి కొన్నా 199,249 ధరలతో అందుబాటులోకి తీసుకొచ్చారు.జీన్స్ పాయింట్,కాటన్ పాయింట్,చూడి,బిగ్ షర్ట్,టీ షర్ట్,ఫ్రాక్,మిడ్డి,వెస్ట్రన్ డ్రెస్,చుడిదార్,పటియాలా ,ప్లాజా పాయింట్ ,లుంగీ,లేగిన్స్,టవల్స్,లేడీస్ టాప్స్,చెప్పులు, బ్యాగులను తదితర దుస్తులు,వస్తువులు తక్కువ ధరకు పెట్టడంతో ప్రజలు ఆసక్తి చూపుతున్నారు.నిన్న ఓపినింగ్ అయినా సందర్భంగా 2000 విలువ చేసే వస్తువులు కొన్నవారికి ఒక 50 లీటర్ల రైస్ డ్రం ఉచితంగా ఇవ్వనున్నారు.ఈ ఆఫర్ మొదట్లో కొన్న 500 మంది సభ్యులకు ఈ అవకాశం కల్పించారు.ఈ సందర్భంగా యజమాని సెంథిల్ కుమార్ మాట్లాడుతూ మా షాపింగ్ మాల్ లో అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో పెట్టుకొని దుస్తులు,వస్తువులు అందుబాటులోకి తీసుకొచ్చా మని పేర్కొన్నారు.ఉగాది,రంజాన్ పండుగ రోజులను దృష్టిలో పెట్టుకొని గత మూడేళ్లుగా వ్యాపారం నిర్వహిస్తున్నామని అన్నారు.నంద్యాల ప్రజలకు వస్తువుల నాణ్యత,తక్కువ ధరలకు అందుబాటులో ఉండడంతో వ్యాపారం బాగుందని పేర్కొన్నారు.నంద్యాల కస్టమర్ దేవుళ్ళందరికి ఉగాది,రాంజం శుభాకాంక్షలు తెలిపారు.











ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
శుక్రవారం14 మార్చి 2025

# నూనెపల్లె రైల్వే అండర్పాస్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలి

## - కాలువలను శుభ్రం చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 13:

నంద్యాల పట్టణంలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా చైతన్య యాత్ర ప్రారంభ రోజు సిపిఎం కార్యాలయం నుండి ఏకలవ్య నగర్, హరిజన పేట, కొలిమిపేట, నివర్తి నగర్ లో పాదయాత్ర నిర్వహించడం జరిగింది. ఈ పాదయాత్ర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు వారి ద్వారా తెలుసుకుంటూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడమే ప్రధాన ఉద్దేశమని ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పి నరసింహ, కే మహమ్మద్ గౌస్, పార్టీ సీనియర్ నాయకులు తోట మద్దులు, పార్టీ జిల్లా నాయకులు ఎం రమేష్ నాయక్,వీరితో పాటు పార్టీ నాయకులు రామరాజు, వీరసేన, సిపిఎం కార్యకర్తలు ఆంజనేయులు, రానా, సందీప్,హరి, శ్రీనివాసులు, లతోపాటు మరో 30 మంది పాల్గొనడం జరిగింది.




అనంతరం సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్,పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పి నరసింహులు, సిపిఎం సీనియర్ నాయకులు తోటమద్దులు మాట్లాడుతూ ఏకలవ్య నగర్ లో ఉంటున్న కార్మికులకు పట్టణంలో బుట్టలు అమ్ముతున్న సరైన కూలి రావడంలేదని, బ్రతుకు భారమైందని వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని, ముఖ్యంగా ప్లాస్టిక్ వస్తువులు వచ్చిన తర్వాత బట్టలు కొనుక్కునే వారే కరువయ్యారని కావున పట్టణంలో ఉపాధి పనిని ఏర్పాటు చేస్తే బాగుంటుందని కోరారు. అదేవిధంగా హరిజన పేటలో నెలల తరబడి కాలువలను శుభ్రం చేయడం లేదని కాలువల లో నిలిచి ఉన్న నీటిపై దోమలు విలయతాండవం చేసి ఇళ్లలోకి చొరబడి తినే వస్తువుల పైన వాలి అనేక రోగాలకు గురవుతున్నామని, కనీసం రెండు రోజులకొక్కసారైనా కాలువ శుభ్రం చేసే విధంగా చూడాలని, అధికారులు పట్టించుకోవడం లేదని, ప్రజా ప్రతినిధి ఎవరు కన్నెత్తి చూడడం లేదని ఎన్నికల సమయంలో గుర్తు వస్తాము తర్వాత పూర్తిగా మమ్మల్ని మర్చిపోయి మా జీవితాలతో చెలగాటమాడుతున్నారని, దోమలపై దండయాత్ర అంటూనే ఫాగింగ్ ఇంతవరకు ఒక్కసారి కూడా చేయలేదని విన్నవించారని అన్నారు. నూనెపల్లె రైల్వే అండర్ బ్రిడ్జిని ఏర్పాటు చేస్తే ఇక్కడున్న మనుషులకు పశువులకు ఇబ్బందులు లేకుండా ఉంటుందని, అవతలికి దాటకుండా రైల్వే అధికారులు కమ్ములను అడ్డుకట్ట వేయడం ద్వారా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వెంటనే ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే మంత్రి ఫరూక్ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేయాలని వేలాదిమంది నిత్యం ఆళ్లగడ్డ, కోవెలకుంట్ల, గిద్దలూరు నుంచి చుట్టుపక్కల గ్రామాల నుంచి నంద్యాలకు వస్తున్నారని నిత్యం వేలాది మందితో నూనెపల్లి రద్దీగా ఉంటుందని ఈ బ్రిడ్జి ఏర్పాటు చేయడం ద్వారా అనేకమంది లబ్ధి పొందుతారని, పశువులు మేతకు అవతలికి వెళ్లేందుకు ఇబ్బందులు లేకుండా ఉంటుందని, ఈ గేటు వేయడం ద్వారా పశువులు, మనుషులు రైలు కింద ఇప్పటికే మృతి చెందిన ఘటనలు చాలా ఉన్నాయని కావున వెంటనే రైల్వే అధికారులతో చర్చించి రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం మహిళలందరికీ ఇంట్లో ఎంత మంది ఉంటే అంతమందికి నెలకు 1500 ఇస్తామన్న హామీని,ఉచిత బస్సు ప్రయాణ హామీని నెరవేర్చాలని ఇంట్లో ఎంతమంది చిన్నపిల్లలు ఉంటే వారందరికీ తల్లికి వందనం అమలు చేయాలని, ఒక సంవత్సరం అందర్నీ మభ్యపెట్టే ప్రయత్నం చేశారని అన్నారు. ఎండాకాలం లో ఇంట్లో ఫ్యాన్ వేసుకోవాలంటే కరెంటు చార్జీలు పెరగడం వలన భయాందోళనకు గురవుతున్నామని, గతంలో 200/- వస్తే 500/- రూపాయలు బిల్లు వచ్చేలా పెరగడం వలన కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేక పోయిందని అన్నారు. ప్రజల్లో తిరుగుబాటు సంవత్సరం కాకముందే మొదలైందని కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు ఇప్పుడు నెరవేరుస్తాం అప్పుడు నెరవేరుస్తామని కాలం వెళ్లబుచ్చుతుందని, ఇప్పటికైనా కళ్ళు తెరుచుకోకపోతే ప్రజల తిరుగుబాటుతో కూటమి ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

## కృత్రిమంగా ఆక్సిజన్ ను కనుగొన్న శాస్త్రవేత్త శ్రీ జోసెఫ్ ప్రీస్ట్ లీ సేవలు చిరస్మరణీయం.

**-సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి.**



**ఆంధ్ర ప్రగతి డోన్ మార్చి 13:**
మార్చి 13 న కృత్రిమంగా ఆక్సిజన్ ను కనుగొన్న శాస్త్రవేత్త శ్రీ జోసెఫ్ ప్రీస్ట్ లీ జయంతి సందర్భంగాడోన్ లో సామాజిక కార్యకర్త పి.మహమ్మద్ రఫి ఆధ్వర్యంలో ఆక్సిజన్ కనుకొన్న శాస్త్రవేత్త శ్రీ జోసెఫ్ ప్రీస్ట్ లీ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘణంగా నివాళులర్పించారు. వారిని స్మరించుకున్నారు.ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి మాట్లాడుతూ..జోసెఫ్ ప్రీస్ట్‌లీ మార్చి 13, 1733 జన్మించారు. వాతావరణంలో సహజంగా కొద్దిగా మాత్రమే లభించే ఆక్సిజన్ను ప్రయోగశాలలో కృత్రిమంగా తయారు చేసే విధానాన్ని కనుగొన్న శాస్త్రవేత్త. కార్బన్ డయాక్సైడును కృత్రిమంగా చేయడాన్ని కనిపెట్టింది కూడా ఈయనే. ఇవే కాదు కార్బన్ మోనాక్సైడు, నైట్రస్ ఆక్సైడు (లాఫింగ్ గ్యాస్)లను కూడా ఈయనే ఆవిష్కరించారు. ఇవన్నీ వేర్వేరు సందర్భాలలో ఎంతగానో ఉపయోగపడుతున్నాయి.ప్రఖ్యాత శాస్త్రవేత్త బెంజిమెన్ ఫ్రాంక్లిన్ ఇంగ్లండు పర్యటనతో స్ఫూర్తి పొంది విద్యుత్ పై అధ్యయనం చేసి 'హిస్టరీ అండ్ ప్రెజెంట్ స్టేట్ ఆఫ్ ఎలక్ట్రిసిటీ' గ్రంథాన్ని రాశారు.అమెరికా నార్తంబర్లాండ్లో ఆయన ప్రయోగశాలలను నేషనల్ మ్యూజియంగా ప్రకటించారు.ఈయన ఫిబ్రవరి 6, 1804 స్వర్గస్తులైనారు. ఇలాంటి సమాజ సేవకులను, శాస్త్రవేత్తలను ఎల్లవేళలా స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి కోరారు.

## ప్రభుత్వ హాస్పిటల్ విచారణ నోటీసులు ఇచ్చి మరల వాయిదా వేసిన డాక్టర్లు.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల మార్చి 13:**
నంద్యాల జిల్లా, పాణ్యం మండలం, మద్దూరు గ్రామ వాసి కొప్పెర బేబీ శాంతి తీవ్ర జ్వరం మరియు కడుపునొప్పితో తన కుమారుడు చిన్న చెన్నయ్య సహకారంతో 22.12.2024న నంద్యాల ప్రభుత్వ హాస్పిటల్ కు రాగా, అడ్మిట్ చేసుకోకుండా ఆ రోజు డ్యూటీలో ఉన్న సిబ్బంది కేవలం సూది వేసి మరుసటి రోజు రావాలని సూచించినట్లు చిన్న చెన్నయ్య తెలిపారు. తన తల్లి తీవ్ర అనారోగ్యంతో బాధపడుచుండగా, సెవెన్ హిల్స్ హాస్పిటల్ తీసుకెళ్లగా వారు కూడా గంటల వ్యవధిలో టెస్టులు, స్కానింగ్ పేరుతో సుమారు ఏడు వేల రూపాయలు వసూలు చేశారని తెలిపారు. పై అంశంలో ఆధారాలు సేకరించి డి.ఏం %డ% హెచ్.ఓ మరియు మెడికల్ సూపరింటెండెంట్ లకు పిర్యాదు చేయగా నేడు సెవెన్ హిల్స్ హాస్పిటల్ లో డాక్టర్లు సుదర్శన్, భరత్ కుమార్ విచారణ చేపట్టి హాస్పిటల్ రివార్డులు మరియు పేషెంట్ , పిర్యాదుదారు రివార్డులు పరిశీలించినట్లు సతీష్ కుమార్ తెలిపారు. ప్రభుత్వ హాస్పిటల్ విచారణ నోటీసు ఇచ్చి మరల వాయిదా వేసిన డాక్టర్లు.22.12.2024న ప్రభుత్వ హాస్పిటల్ లో విధులపట్ల నిర్లక్ష్యంగా ఉన్న సిబ్బందిపై కె. సతీష్ కుమార్ చేసిన పిర్యాదు మేరకు నేడు విచారణ ఉంటుందని చెప్పి డాక్టర్లు మదన్ మోహన్ రావు, పద్మజ, జిలానీ వారలు వాట్సాప్ లో విచారణ నోటీసు పంపారని తెలిపారు. విచారణలో భాగంగా ఫిర్యాదుదారుడు సతీష్ కుమార్, పేషెంట్ బేబీ శాంతి, కుమారుడు చిన్న చెన్నయ్య ప్రభుత్వ హాస్పిటల్ నంద్యాలలో హాజరు కాగా, విచారణాధికారులు 22.12.2024న ఎవరెవరు డ్యూటీలో ఉన్నారో తమకు తెలియదని, వారిని కనుగొని మరొకరోజు విచారిస్తామని చెప్పి, విచారణ వాయిదా వేశారు.కె. సతీష్ కుమార్ మాట్లాడుతూ విచారణ చేసే విషయంలో ఎలాంటి సిద్దపాటు లేకుండా తమను విచారణకు విచారణకు రమ్మని పిలిపించి విచారణ వాయిదా వేయడంపై సతీష్ కుమార్ అసహనం వ్యక్తం చేశారు.

## పని చేయండి...అటవీ సంపదను

# దోచుకెళ్లండి..?

**ఆంధ్ర ప్రగతి**
**మహానంది మార్చి 13:**

నంద్యాల రేంజ్ అటవీ శాఖలో కలప అక్రమ రవాణా యథేచ్ఛగా జరుగుతున్నట్లు సమాచారం. తాజాగా మహానంది మండలం లో గురువారం తెల్లవారుజామున తిమ్మాపురం బీటులో పాలేరువాగు మోటు దగ్గర వెదురు,కలపను ఎద్దుల బండ్లలో తరలించినట్టు తెలుస్తుంది. అయితే ఇందులో అటవీశాఖ అధికారుల కీలక పాత్ర పోషిస్తున్నట్లు, వారికి పని చేస్తే చాలు ఎంతటి కలపనైనా తరలించుకోవచ్చు? మాకు పని చేయండి మీకు కావల్సిన అటవీ సంపదను తీసుకొని వెళ్ళండి అని హుకుం జారీ చేస్తున్నట్లు తెలుస్తోంది. నిత్యం ఎద్దుల బండ్లలో అటవీ సంపదను తరలిస్తున్న అటవీశాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడంపై పలు విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతోపాటు పాలేరు వాగులో నుంచి ఇసుక తరలిస్తున్నారని వార్తాపత్రికల్లో రావడంతో అధికారులు పాలేరు వాగు గుండా వెళ్లకుండా జెసిపి తో కాలువ తీపించారు, అయితే ఇసుక మాఫియా కు దారులెన్నో రూటు మార్చి మరి రెండు ట్రాక్టర్లు ద్వారా ఇసుకను తరలిస్తున్నారు. ఇప్పటికైనా అటవీశాఖ ఉన్నతాధికారులు స్పందించి అటవీ సంపదను కొల్లగొట్టకుండా తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



## రాజకీయ పార్టీల సలహాలను పరిగణలోకి తీసుకుంటాం

**-కర్నూలు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి యస్.రవీంద్రబాబు**





కర్నూలు **మార్చి 13ఆంధ్ర ప్రగతి:**
రాజకీయ పార్టీలు తెలిపే సలహా సూచనలు, అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుని, పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కర్నూలు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు తెలిపారు. గురువారం నగరపాలక కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్వో మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతినెల మొదటి వారంలో రాజకీయ ప్రతినిధుల సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇచ్చే సలహా సూచనలు, అభ్యంతరాలను పరిశీలించి, ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్తామన్నారు.
కాగా సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు పలు సమస్యలను లేవనెత్తారు. జోహరపురం సమీపంలోని ఇందిరమ్మ కాలనీలో పోలింగ్ కేంద్రం లేక, జోహరపురం 257, 258వ పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు వెళ్ళాల్సి వస్తుందని, వారిని దృష్టిలో ఉంచుకుని ఇందిరమ్మ కాలనీలో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని తెలుగుదేశం పార్టీ, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, సిపియం , ఇతర పార్టీల ప్రతినిధులు ఆర్వో దృష్టికి తీసుకొచ్చారు. ఓటర్ల జాబితాలో చిరునామా, నగరపాలక ఇంటి నెంబర్లు కొత్తవి గందరగోళంగా ఉందని ప్రతినిధులు ఆర్వో దృష్టికి తెచ్చారు.కార్యక్రమంలో తహశీల్దార్ ఇ.వెంకటలక్ష్మి, డిప్యూటీ తహశీల్దార్ డబ్లు.ధనుంజయ్, సూపరింటెండెంట్ సుబ్బన్న, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు టిడ్కో ఇళ్లు కేటాయించండి

## అసెంబ్లీలో ప్రస్తావించిన పలువురు సభ్యులు

## 7లక్షలకు పైగా టిడ్కో ఇళ్లకు మంజూరు ఇచ్చామన్న నారాయణ

అమరావతి, **మార్చి 13ఆంధ్ర ప్రగతి:** టిడ్కో ఇళ్లపై అసెంబ్లీ వేదికగా మంత్రి నారాయణ క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు .. అసెంబ్లీలో టిడ్కో ఇళ్లపై క్వశ్చన్ అవర్‌లో సభ్యులు ప్రశ్నలు వేశారు.. బ్యాంక్ లోన్ కట్టలేక లబ్దిదారులు ఇబ్బందులు పడుతున్నారన్న ఆవేదిన వ్యక్తం చేశారు సభ్యులు మాధవి రెడ్డి.. కొండబాబు.. సింధూర రెడ్డి.. జోగేశ్వర రావు.. లబ్దిదారులకు వెంటనే టిడ్కో ఇళు ఇవ్వాలని సభ్యులు కోరారు.. వడ్డీలు కట్టలేక.. అటు అద్దె ఇళ్లల్లో ఉండలేక ఇబ్బందులు పరిష్కరించాలని కోరారు.. ఇక, సభ్యుల ప్రశ్నలకు సమాధానమిచ్చిన మంత్రి నారాయణ.. టిడ్కో ఇళ్లపై క్లారిటీ ఇచ్చారు. 7 లక్షలకు పైగా ఇళ్లు టిడ్కోలో మంజూరు అయ్యాయి. 4 లక్షలకు పైగా ఇళ్లకు టెండర్లు పిలిచాం.. వాటిలో గత ప్రభుత్వం కొన్ని ఇళ్లు రద్దు చేసిందని మండిపడ్డారు మంత్రి నారాయణ.. కేవలం గత ప్రభుత్వం 57 వేల ఇళ్ల నిర్మాణం చేసింది.. టిడ్కో ఇళ్లలో మంచి సౌకర్యాలు ఉన్నాయి. రోడ్లు. పార్కులు. స్కూళ్లు.. షాపింగ్ కాంప్లెక్స్ ఇలా అన్ని సౌకర్యాలు ఉన్నాయి. అప్పట్లో సీఎం చంద్రబాబు టిడ్కో ఇళ్ల దగ్గర ఎకనామిక్ ఆక్టివిటీ ఉండాలన్నారు.. 2 ఎకరాలు టిడ్కో ఇళ్ల కాంప్లెక్స్ దగ్గర ఉంచితే అది కూడా గత ప్రభుత్వం దుర్వినియోగం చేసిందని విమర్శించారు. గత ప్రభుత్వానికి ఎ÷-లానింగ్ లేదు.. ఇల్లు ఇవ్వకుండానే లోన్ తీసుకున్నారు. 77 వేల మందిపై గత ప్రభుత్వం లోన్ తీసుకుని ఇళ్లు ఇవ్వలేదు.. ప్రస్తుతం ప్రభుత్వం 140 కోట్లు బాంక్ లోన్ కట్టాలి. కొన్ని ఇళ్లను రద్దు చేసి వేరేవారికి గత ప్రభుత్వం ఇచ్చింది. వీటికి సంబంధించి కూడా మార్పులు చేస్తాం అని మంత్రి నారాయణ అన్నారు..

# విజయసాయి మొన్నటి వరకు కోటరీలోనే ఉన్నారు

## రాజకీయ నేతలకు కోటరీలు లేవని చెప్పగలమా

## విజయసాయి వ్యాఖ్యలపై మండిపడ్డ గుడివాడ అమర్‌నాథ్

అమరావతి, **మార్చి 13ఆంధ్ర ప్రగతి:**:జగన్మోహన్ రెడ్డి కోటరీ అంటే వైసీపీ కార్యకర్తలు మాత్రమేనని మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత గుడివాడ అమర్నాథ్ స్పష్టం చేశారు. ఏ రాజకీయ పార్టీలో కోటరీ ఉండదో చెప్పాలి.. అది ప్రతీ వ్యవస్థలో భాగం.. మొన్నటి వరకు కోటరీలో వున్న సాయిరెడ్డి వ్యాఖ్యలను ప్రజలు హర్షించరని ఫైర్ అయ్యారు.. విజయసాయిరెడ్డి తాజాగా చేసిన వ్యాఖ్యలపై గుడివాడ అమర్నాథ్ విమర్శలు గుప్పించారు. విజయసాయిరెడ్డి ఆత్మ పరిశీలన చేసుకోవాలని సూచించిన ఆయన.. మొన్నటి వరకు సాయిరెడ్డి చెప్పిన పూజారుల్లో ఆయన ఒకరు కదా అని ప్రశ్నించారు.. విజయసాయిరెడ్డి వ్యాఖ్యల తర్వాత వ్యవసాయం కాదు రాజకీయం చేస్తారనేది అర్థం అయ్యిందన్నారు. పార్టీ నుంచి బయటకు వెళ్లిపోయిన తర్వాత ఇంత కంటే గొప్పగా మాట్లాడతారని భావించలేం అంటూ సాయిరెడ్డిపై సెటైర్లు వేశారు మరొకరి మీద ప్రేమ పుడితేనే మనసులు విరిగిపోతాయి.. రాజీనామా తర్వాత ఇక ఏ రాజకీయ పార్టీలో చేరనని చెప్పిన మాటలకు నిన్నటి వ్యాఖ్యలకు తేడా కనిపించిందన్నారు. 2024లో జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యి వుంటే ఇప్పుడు వెళ్లిపోయిన వాళ్లు.. ఎలాంటి వ్యాఖ్యలు చేసేవాళ్లు.. ఈ విధంగా స్పందించే వాళ్లా..? అని నిలదీశారు.. ప్రతీ మంగళవారం అప్పులు చెయ్యడం కోసం బటన్ నొక్కుతున్నారు.. తప్ప ప్రజలకు మేలు చేసేందుకు మాత్రం చంద్రబాబుకు చేతులు రావడం లేదన్నారు.. ఎన్నికల కోడ్ కారణంగా మా ప్రభుత్వం హయంలో విద్యాదీవెన ఒక్క క్వార్టర్ మాత్రమే పెండింగ్ వుందని అన్నారు. 4 వేల 500 కోట్లు తక్షణం విడుదల చెయ్యాలని తల్లిదండ్రులు, విద్యార్థుల పక్షాన డిమాండ్ చేస్తున్నాం అన్నారు. రాష్ట్రంలో అధికార, విపక్షలతో పాటు ప్రభుత్వ పక్షం అనే టీమ్ ఒకటి తిరుగుతోంది.. అటువంటి బ్యాచ్ లకు అధికారంలో ఉన్న వాళ్లు తప్ప రాజకీయాలతో సంబంధం ఉండన్నారు.. ఇక, కాకినాడ సీ పోర్టు పై ఎటువంటి విచారణ అయిన చేసుకోవచ్చు.. కానీ, వ్యక్తిగత ప్రతిష్టలను దెబ్బతీసే ప్రయత్నం జరుగుతోందని మండిపడ్డారు.

------

# టిడిపి నేత హత్యను ఛేదించిన పోలీసులు

మదనపల్లి, **మార్చి 13ఆంధ్ర ప్రగతి:**:అన్నమయ్య జిల్లా సంబేపల్లి మండలం ముదినేనివ్డడెప్లలెలో ఈ నెల 2వ తేదీన జరిగిన తెలుగుదేశం పార్టీ నేత తిరుపతి వారాధి (77) హత్య కేసును పోలీసులు ఛేదించారు. హత్య జరిగిన రోజు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హత్య జరిగిన ప్రాంతాన్ని పరిశీలించి ఆ ఘటనపై ఆరా తీశారు. నిందితులను వెంటనే గుర్తించి అరెస్టు చేయాలి మంత్రి రాంప్రసాద్ రెడ్డి పోలీసులను ఆదేశించారు. దీంతో, పోలీసులు ఎట్టకేలకు ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. సంబేపల్లి మండలం దుద్యాల గ్రామానికి చెందిన తిరుపతి వారాధి (77) కొన్నేళ్ల క్రితం ముదినేనివ్డడెప్లలె కు వచ్చి స్థిరపడ్డారు. అయితే, గ్రామంలో ప్రజలకు అవసరమైన పనులు చేసి పెడుతూ వస్తుండేవారు. ఇటీవల ఉపాధి హామీ పథకం కింద 5 లక్షల పనులు చేయించేందుకు కాంట్రాక్టు పనులు దక్కించుకున్నారు. రహదారి నిర్మాణానికి మరో 49 లక్షల విలువైన పని వచ్చిందని స్థానికులకు చెప్పారు. దీంతో అదే గ్రామానికి చెందిన మదనపల్లి చిన్నికృష్ణ, బంగారువాండ్లప్లలెకు చెందిన యోగానందరెడ్డి అలియాస్ ఆనంద్ రెడ్డిలు కాంట్రాక్టు పనుల కోసం పోటీ పడడమే కాకుండా ఎక్కడ నుంచో వచ్చి తమ గ్రామంలో పెత్తనం చెలాయిస్తున్నాడని వారు తిరుపతి వారాధి పై ద్వేషం పెంచుకున్నారు. ఈ నెల 2వ తేదీన మల్లూరమ్మ గుడి వద్ద వేప చెట్టు కింద తిరుపతి వారాధి నిద్రిస్తుండగా చిన్నికృష్ణ, ఆనంద రెడ్డిలు కలిసి బండరాయితో కొట్టి చంపినట్లు తమ విచారణలో తేలిందని రాయచోటి రూరల్ సీఐ వరప్రసాద్, ఎస్ఐ భక్తవత్సలం వివరించారు. హత్య కేసులోని ఇద్దరు నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు వెల్లడించారు.

------

# సిఎం చంద్రబాబుతో నాగం భేటీ



అమరావతి **మార్చి 13ఆంధ్ర ప్రగతి:** మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత నాగం జనార్దన్‌రెడ్డి ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని మర్యాదపూర్వకంగా కలిశారు. చాలాకాలం తర్వాత చంద్రబాబును ఏపీ అసెంబ్లీలో గురువారం కలువడంతో నాగంను చంద్రబాబు ఆత్మీయంగా పలకరించారు. నాగం గారు ఎలా ఉన్నారు ? ఆరోగ్యం ఎలా ఉంది? కలిసి చాలారోజులైంది. పిల్లలు ఏం చేస్తున్నారంటూ బాబు ఆరా తీశారు. ఆరోగ్యం కాపాడుకోవాలని సూచించారు. ఓబులాపురం మైనింగ్‌కు సంబంధించి ఉమ్మడి ఏపీలో అప్పటి తెలుగుదేశం నేతలపై కేసులు నమోదైన విషయం తెలిసిందే. కేసుల విచారణలో భాగంగా విజయవాడ ప్రజాప్రతినిధుల కోర్టుకు నాగం హాజరయ్యారు. ఈ క్రమంలోనే నాగం అసెంబ్లీలోని సీఎం చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఉమ్మడి రాష్ట్రంలోని కేసులను ఎట్టకేలకు కొట్టివేయడంపై బాబు చంద్రబాబు ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. ఇద్దరు నేతలు ఉమ్మడి ఏపీలో చేసిన పోరాటాలపై చర్చించారు. నాగం÷ర్ బ్రాండ్‌గా ఉండేవారని, పార్టీ ఆదేశిస్తే దూసుకెళ్లేవారని బాబు పేర్కొన్నారు. నాల్గోసారి బాబును సీఎంగా చూడడం సంతోషాన్ని ఇచ్చిందని నాగం పేర్కొన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలు బాగుండాలని.. తెలుగు ప్రజలు అన్నిరంగాల్లో విజయం సాధించాలన్నదే తన అభిమతమని నాగం తెలిపారు.

# ఆమ్ ఆద్మీకి వరుస షాక్‌లు

## మనీష్ సిసోదియా, సత్యేందర్‌లపై ఎఫ్ఐఆర్ నమోదు

## రాష్ట్రపతి అనుమతి ఇచ్చినట్లు సమాచారం

న్యూఢిల్లీ, **మార్చి 13ఆంధ్ర ప్రగతి:**ఆమ్ ఆద్మీ పార్టీకి వరుస షాక్‌లు తగులుతున్నాయి. తాజాగా ఆ పార్టీకి చెందిన ఇద్దరు కీలక నేతలపై కేసుల నమోదుకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అనుమతి ఇచ్చినట్లు సమాచారం. దిల్లీలోని పాఠశాలల్లో తరగతి గదుల నిర్మాణంలో రూ.1300 కోట్ల మేర కుంభకోణం జరిగిందనే ఆరోపణలపై మనీష్ సిసోదియా, సత్యేందర్‌లపై ఎఫ్ఐఆర్ నమోదుకు రాష్ట్రపతి అనుమతి ఇచ్చినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. దిల్లీలోని ప్రభుత్వ పాఠశాలల్లో పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంట్ 2400 తరగతి గదుల నిర్మాణంలో స్పష్టమైన అవకతవకలు ఉన్నట్లు కేంద్ర విజిలెన్స్ కమిషన్(సీవీసీ) 2020 ఫిబ్రవరి 17న ఓ నివేదికలో పేర్కొంది. ఈ క్రమంలోనే 2022లో దిల్లీ ప్రభుత్వ విజిలెన్స్ డైరెక్టరేట్ ఈ కుంభకోణం ఆరోపణలపై దర్యాప్తునకు సిఫారసు చేస్తూ ప్రధాన కార్యదర్శికి నివేదికను సమర్పించింది. ఈ నేపథ్యంలో కేజ్రీవాల్ హయాంలో మంత్రులుగా ఉన్న వీరిద్దరిపైనా ఎఫ్ఐఆర్ నమోదుకు రాష్ట్రపతి ఆమోదం తెలిపినట్లు సమాచారం. గతంలో మద్యం విధానం కేసులో సిసోదియా, మనీలాండరింగ్ కేసులో సత్యేందర్ జైన్ అరెస్టయ్యి ఆ తర్వాత బెయిల్‌పై విడుదలైన విషయం తెలిసిందే.

# ఏపీలో పాలిటెక్నిక్ కాలేజీల్లో ప్రవేశాల కోసం దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం

**ఏప్రిల్ 15 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ**

**ఎస్ఎస్‌సీ హాల్ టికెట్‌తో దరఖాస్తు చేసుకునే అవకాశం**




**మార్చి 13ఆంధ్ర ప్రగతి:**
ఆంధ్రప్రదేశ్‌లో పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రవేశాల కోసం నిర్వహించే పాలిసెట్ (%AP Polycet% 2025) కు దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైంది. ఆసక్తి కలిగిన విద్యార్థులు ఏప్రిల్ 15 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. పదో తరగతి విద్యార్థులు తమ ఎస్ఎస్‌సీ హాల్ టికెట్ నంబర్ ఎంటర్ చేసి దరఖాస్తు చేయవచ్చు. ఈ పరీక్షకు సంబంధించి పాత ప్రశ్నాపత్రాలు, మెటీరియల్ (తెలుగు, ఇంగ్లీషు మీడియం) ను రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ ఏపీ పాలిసెట్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచడం జరిగింది. ఆన్‌లైన్ దరఖాస్తు, మెటీరియల్, పాత ప్రశ్నాపత్రాల కొరకు క్లిక్ ఇక్కడ చేయండి, పాలిసెట్ స్టడీ మెటీరియల్ (తెలుగు), స్టడీ మెటీరియల్ (ఇంగ్లీషు) ఇక, ఏపీ పాలిసెట్ పరీక్ష ఏప్రిల్ 30న జరగనుంది. ఆబ్జెక్టివ్ విధానంలో జరిగే ఈ పరీక్షలో మొత్తం 120 ప్రశ్నలు ఉంటాయి. మ్యాథమెటిక్స్ నుంచి 50, ఫిజిక్స్ నుంచి 40, కెమిస్ట్రీ నుంచి 30 చొప్పున ప్రశ్నలు ఉంటాయి. ఒక్కో ప్రశ్నకు ఒక్కో మార్కు, నెగిటివ్ మార్కులు లేవు. ఓసీ, బీసీ అభ్యర్థులు రూ.400లు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులైతే రూ.100లు దరఖాస్తు రుసుముగా చెల్లించాల్సి ఉంటుంది.

# పెన్షన్లపై మండలిలో చర్చ 2లక్షల వరకు తగ్గించారని తోట ఆరోపణ

## -తిప్పికొట్టిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్

అమరావతి,మార్చి13(ఆర్ఎన్ఎ):
ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో భాగగా గురువారం మండలిలో ప్రశ్నోత్తరాలు సమయంలో సామాజిక పెన్షన్ల సంఖ్య తగ్గింపుపై ఆసక్తికర చర్చ జరిగింది. వివిధ కారణాలతో పెన్షన్లను తొలగించారని, దాదాపు రెండు లక్షల పెన్షన్లు తగ్గించారని వైసీపీ సభ్యులు తెలిపారు. వైసీపీ హాయంల 13 లక్షల వరకు కొత్త పెన్షన్లు ఇచ్చామని చెప్పుకొచ్చారు. వైసీపీ సభ్యుల ప్రశ్నలకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ధీటైన సమాధానం ఇచ్చారు. పెన్షన్లు ఇచ్చిందే ఎన్టీఆర్ అంటూ మంత్రి గుర్తు చేశారు. రెండు లక్షల పెన్షన్లు తగ్గించారని.. దివ్యాంగుల పెన్షన్లను కూడా తగ్గించేశారని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు అన్నారు. వివిధ కారణాలతో పెన్షన్లు తొలగిస్తున్నారన్నారు. పేదలకిచ్చే పెన్షన్ల విషయంలో భూతద్దంలో చూడాల్సిన అవసరం లేదని చెప్పుకొచ్చారు. వైసీపీ వాళ్ళెవరికి పని చేయవద్దని సీఎం చంద్రబాబే చెప్పారంటూ వ్యాఖ్యలు చేశారు. 14 వేల పెన్షన్లు తగ్గించినట్లు చెబుతున్నారని కానీ.. ప్రభుత్వం ఇచ్చిన లెక్కలు చూస్తే రెండు లక్షల పెన్షన్లు తగ్గించినట్లు అర్థం అవుతుందని వైసీపీ సభ్యుడు రమేష్ యాదవ్ అన్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత కొత్త పెన్షన్లు ఇచ్చారా



లేదా అని అడిగారు. వైసీపీ హయాంలో ఐదేళ్ళలో 13 లక్షల కొత్త పెన్షన్లు ఇచ్చామని రమేష్ తెలిపారు. పెన్షన్ల తొలగింపులో ఏ విధానాలు పాటిస్తున్నారని మరో సభ్యుడు మొండితో అరుణ్ కుమార్ ప్రశ్నించారు. పదిహేను రోజుల్లో దివ్యాంగుల సర్టిఫికెట్ ఇవ్వాలని కండిషన్ పెట్టారని, 13 పాయింట్లు వెరిఫికేషన్ చేస్తున్నారని అరుణ్ పేర్కొన్నారు. వైసీపీ సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సమాధానం ఇస్తూ.. పెన్షన్లు ఇచ్చిందే ఎన్టీఆర్ అని చెప్పుకొచ్చారు. 200 నుంచి 1000, 1000 నుండి 2000 చేసింది టీడీపీయే అని గుర్తుచేశారు. 3000 నుంచి 4000 రూపాయలకు పెంచింది కూడా కూటమి ప్రభుత్వమే అని తెలిపారు. 13 శాతం జనాభాకు పెన్షన్ అందిస్తున్నామన్నారు. 2019 నుంచి 2024 వరకూ 24 లక్షల పెన్షన్లు తగ్గించారు. 13 పాయింట్ వెరిఫికేషన్ తాము చేయడం లేదని స్పష్టం చేశారు. రెండు లక్షల పెన్షన్లు తగ్గించామనేది అసత్యమన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత లక్షా ఎనభై వేల మంది చనిపోయారని తెలిపారు. 14 వేల పెన్షన్లు తొలగించిన వారిలో శాశ్వత వలసదారులే అధికంగా ఉన్నారన్నారు. గత ప్రభుత్వంలో అనర్హులకి పెన్షన్లు ఇచ్చారన్నారు. హెల్త్ పెన్షన్‌కు ఎప్పుడైనా అర్జీ పెట్టుకోవచ్చని తెలిపారు. కడప జిల్లాలో 3000పైగా దివ్యాంగుల పెన్షన్లున్నాయన్నారు. కలెక్టర్ వెర్ఘి÷ చేస్తే కేవలం 1300 మంది మాత్రమే అర్హులని తేలిందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ వెల్లడించారు. ఇక ఆడబిడ్డ నిధి పథకం ఎప్పటి నుంచి అమలు చేస్తారంటూ వైసీపీ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి ప్రశ్నించారు. 18 - 60 ఏళ్ళ మధ్యనున్న మహిళలకు నెలకి 1500 ఇస్తామని హామీ ఇచ్చారని.. ఇప్పటి వరకూ ఎంత మంది లబ్దిదారులు ఉన్నారో గుర్తించారా అని అడిగారు. ఎంత నిధులు అవసరం అవుతాయో లెక్కగట్టారా అని ప్రశ్నించారు. మంత్రి వర్గ ఉపసంఘం కాని అధికారుల కమిటీగాని వేశారా అని ప్రభుత్వాన్ని అడిగారు.

------

# భారతీయ సంస్కృతిలో హోలీపండగకు ప్రత్యేక స్థానం

హైదరాబాద్, **మార్చి 13ఆంధ్ర ప్రగతి:**
హోలీ పండుగ భారతీయ సంస్కృతిలో ప్రత్యేకమైన స్థానం కలిగి ఉంది. ఇది రంగుల పండుగ మాత్రమే కాకుండా.. అనేక పురాణ కథలతో ముడిపడి ఉంది. కామదహనం, హోళికా దహనం, రాధాకృష్ణుల రంగుల ఆటలు ఈ పండుగకు ప్రాముఖ్యతను పెంచాయి. హోలీ సామాజిక ఐక్యత, ఆనందం, సంప్రదాయాలను వ్యక్తపరిచే పండుగగా నిలుస్తుంది. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే పండుగల్లో మరో ముఖ్యమైన పండుగ. హోలీ అంటే రంగుల పండుగ. ఫాల్గుణ మాసం శుక్లపక్ష పౌర్ణమి నాడు హోలీ పండుగను జరుపుకుంటారు. పౌర్ణమి రాత్రి హోలికా దహనం చేస్తారు. మరునా ఒకరిపై ఒకరు రంగులు జల్లుకుంటూ ఉత్సాహంగా హోలీ వేడుకలను ఆస్వాదిస్తారు. దీనిని ధూలేడి పండుగ అని అంటారు. హోలీ పండుగ అంటేనే ఉత్సాహభరితమైన పండుగ. 'రంగుల పండుగ'. చిన్నా పెద్దా అంతా దేశవ్యాప్తంగా ఎంతో ఘనంగా జరుపుకునే పండుగల్లో హోలీ కూడా. వసంతం రాకను తెలియ చెప్పే పండుగ. భారతదేశం వ్యాప్తంగా హోలీని గొప్పగా జరుపుకుంటారు. ఒక్కోప్రాంతంలో ఒక్కోలా దీనిని చేసుకుంటారు. శ్రీకృష్ణుని జన్మస్థలమైన మధుర, బృందావనంలో హోలీకి ప్రత్యేక ప్రాధన్యత ఉంది. ప్రధానంగా అన్ని చోట్ల రంగులతో వేడుక చేసుకుంటారు.హోలీ రోజున ఒకరిపై ఒకరు రంగులు చల్లుకోవడం తెలిసిందే. హోలీ రోజు రంగులను అందరు చల్లుకోరు. ముఖ్యంగా సోదర బంధం కలిగిన వారు ఒకరికొకరు చల్లుకోరు, తోడబుట్టిన వారిపై రంగులు చల్లరు. ఈ రంగు చల్లడం అనేది బావా మరదల్లు, వరస అయ్యే వారితోనే రంగులాట ఆడతారు. అయితే స్నేహితులకు, పరిచయం లేని వారికి కూడా ఈ రంగులు చల్లవచ్చు.
పర్యావరణానికి, మన చర్మానికి ఎలాంటి హాని జరగకుండా ఉండాలంటే సేంద్రీయ, సహజమైన రంగులు ఎంచుకోవడం ఉత్తమం. అలాగే స్నేహితులతో హోలీ ఆడేటపుడు అప్రమత్తంగా ఉండాలి.

### వేర్వేరు ప్రాంతాల్లో వేర్వేరు ఆచారాలు

హోలీ పండుగ వస్తోందంటే చాలు దేశవ్యాప్తంగా చిన్నా పెద్ద తేడా లేకుండా అందరూ రంగుల్లో మునిగి తేలుతూ పేద, ధనిక తారతమ్యం లేకుండా ఉత్సాహంగా ఈ వేడుకను జరుపుకుంటారు. భిన్న మతాలు, ప్రాం తాలు, భాషలు మాట్లాడే వారితో భిన్నత్వం లో ఏకత్వంలా కనిపించేభాగ్యనగరంలో ఈ వేడుకను నూతనోత్సాహంతో జరుపుకోవడం విశేషం.హిందూ పంచాంగం ప్రకారం ప్రతీ ఏడాది పాల్గుణ మాసంలో పౌర్ణమి రోజున హోలీ వస్తుంది. ఈ ఏడాది మార్చి 14న వచ్చింది. అయితే సత్య యుగం నుంచి జరుపుతున్నారు. ఈ సమయంలో కాముని దహనం, డోలికోత్సవం వేడుకలను కూడా జరుపుకొంటారు. ఈ పండుగ చలికాలానికి వీడ్కోలు చెప్పే వసంత రుతువు ప్రారంభాన్ని సూచిస్తుంది.పౌర్ణమి తిథినాడు పశ్చిమ బెంగాల్లో హోలీ రోజు శ్రీకృష్ణుడి విగ్రహాన్ని ఊయలలో ఉంచి



డోలికోత్సవం నిర్వహిస్తారు. హిరణ్యకశిపుడు ప్రహ్లాదుడిని ఎలాగైన చంపాలని సోదరి హోలికను పంపుతాడు. ప్రహ్లాదుడిని ఒడిలో కూర్చొబెట్టుకుని మంటల్లో దూకుతుంది. ఆ సమయంలో ప్రహ్లాదుడు విష్ణు నామ స్మరణలో ఉన్నందున ప్రహ్లాదుడికి ఏమి కాదు, కానీ హోలిక మాత్రం మంటల్లో కాలి బూడిద అవుతుంది. ఇలా చెడు అంతానికి సంకేతంగా కామదహనంగా హోలీ నిర్వహిస్తారు.

### కృత్రిమ రంగులకు దూరంగా ఉంటే మేలు

వసంతం మొదలయ్యే ముందు జరుపుకునే హోలీ పండుగకు చాలా ప్రాధాన్యత ఉంది. హిందువులు, నేపాల్ దేశస్థులు ఈ హోలీని జరుపుకుంటారు. హిందూ కేలండర్ ప్రకారం ఫాల్గుణ పౌర్ణిమ రోజున ఈ రంగుల పండుగను హోళీగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. హిందూ పురాణాల ప్రకారం ఈ హోలీ జరుపుకోవడం వెనుక ఓ బలమైన కారణమే ఉంది. రాక్షసుల రాజు హిరణ్యకశిపుడి సోదరే ఈ హోలికా. బ్రహ్మ దేవుడు ఇచ్చిన వరంతో హిరణ్యకశిపుడిని చంపడం దాదాపు అసాధ్యంగా మారడంతో అతడు అహంభావిగా మారతాడు. ఆ అహంకారంతోనే స్వర్గంతోపాటు భూమిపై కూడా దాడులు చేస్తుంటాడు. అయితే హిరణ్యకశిపుడి తనయుడు ప్రహ్లాదుడు మాత్రం విష్ణు భక్తుడు. దేవుడిని పూజించడం మానుకోవాలని ప్రహ్లాదునికి ఎన్నిసార్లు చెప్పినా వినకపోవడంతో అతన్ని చంపడానికి హిరణ్యకశిపుడు ఎన్నోసార్లు ప్రయత్నించి విఫలమవుతాడు. చివరగా తన సోదరి హోలికా ఒడిలో కూర్చోవాల్సిందిగా ప్రహ్లాదుడిని హిరణ్యకశిపుడు ఆదేశిస్తాడు. అగ్ని దహించకుండా హోలికా ఓ వరాన్ని పొందుతుంది. ఆమె ఒడిలో ప్రహ్లాదున్ని కూర్చోబెట్టి అగ్నికి ఆహుతి చేయాలని హిరణ్యకశిపుడు భావిస్తాడు. అయితే ఆ ప్రయత్నమూ విఫలమవుతుంది. ఆ మంటల్లో హోలికా పూర్తిగా కాలిపోయి మరణిస్తుంది. ప్రహ్లాదుడు పొందిన ఈ మోక్షాన్ని, హోలికా దహనమవడాన్ని హోలీగా జరుపుకుంటారు. అందుకే హోలీకి ముందు రోజు హోలికాను దహనం చేయడం ఆనవాయితీగా వస్తున్నది. అయితే దక్షిణ భారతదేశంలో దీనినే కామదహనంగా వ్యవహరిస్తున్నారు. కృష్ణుడు జన్మించిన మధురలో ఈ హోలీ పండుగను 16 రోజుల పాటు జరుపుకుంటారు. ఉత్తర భారతంలో హోలీ నాడు భంగు అనే మత్తు పానీయాన్ని సేవించడం కూడా ఆనవాయితీగా వస్తున్నది. మన్మధుడి మరణాన్ని కూడా కామదమనంగా భావిస్తారు. మొత్తంగా రకరకాలుగా ఆనవాయితీలు ప్రాంతాన్ని బట్టి ఉన్నాయి. వీటిని ఆచరిస్తూ రంగుల పండగను జరుపుకోవడం వస్తోంది. రంగుల పండుగ హోలీ వచ్చేసింది. గురువారం దేశవ్యాప్తంగా ఈ పండుగను ఘనంగా జరుపుకోనున్నారు. చిన్నా, పెద్దా తేడా లేకుండా అందరూ రంగుల్లో మునిగి తేలడానికి సిద్ధమవుతున్నారు. మరోవైపు సహజసిద్ధ రంగులనే వాడాలని జనవిజ్ఞాన వేదిక ప్రచారం చేపట్టింది. కృత్రిమ రంగులతో ఆరోగ్యం దెబ్బతింటుందని హెచ్చరించింది.

# కెప్టెన్ వేటలో ఢిల్లీ.. ముందు వరుసలో కేఎల్ రాహుల్, అక్షర్ పటేల్





ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ గెలిచిన జట్టులో సభ్యులైన ఇద్దరు ఇండియన్ ప్లేయర్లలో ఒకరిని, ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు కెప్టెన్ గా ఎంచుకోనున్నట్లు తెలుస్తోంది. ఈనెలలోనే ముగిసిన ఈ మెగాటోర్నీలో భారత్ మూడోసారి ఈ కప్పును కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. ఈక్రమంలో ఢిల్లీ బృందంలో ఉన్న కేఎల్ రాహుల్, అక్షర్ పటేల్ పేర్లు కెప్టెన్సీ చర్చలోకి వస్తున్నట్లు తెలుస్తోంది. రాహుల్.. సీనియర్ వికెట్ కీపర్, టాపార్డర్ బ్యాటర్ కాగా, స్టార్ ఆల్ రౌండర్ గా అక్షర్ పటేల్ గుర్తింపు పొందాడు. గత కొంతకాలంగా ఢిల్లీ జట్టులో ప్రధాన సభ్యునిగా అక్షర్ ఎదిగాడు. గతేడాది జట్టు నుంచి మాజీ కెప్టెన్ రిషభ్ పంత్ వెళ్లిపోవడంతో కెప్టెన్సీ లోటు ఏర్పడింది. దీన్ని భర్తీ చేసుకునేందుకు ఢిల్లీ యాజమాన్యం చూస్తోంది. మెగాటోర్నీ ముగిసేవరకు వేచి చూసిన టీమ్ యాజమాన్యం.. త్వరలోనే సారథిని ప్రకటించనున్నట్లు తెలుస్తోంది. ఇక ఈ మెగాటోర్నీలో ఇద్దరికి అపార అనుభవం ఉండటం ప్లస్ పాయింట్. క్యాపిటల్స్ తరపున ఈ ఏడాది ఏడో సీజన్ ను అక్షర్ ఆడుతున్నాడు. ఓవరాల్ గా 31 ఏళ్ల అక్షర్ కు ఐపీఎల్లో అద్భుతమైన రికార్డు ఉంది. ఇప్పటివరకు తను 150 ఐపీఎల్ గేమ్స్ ఆడాడు. 131 స్ట్రైక్ రేట్ తో 1653 పరుగులు సాధించాడు. అలాగే 7.28 ఎకానమీ రేటుతో 123 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. ఢిల్లీకి ఆది నుంచి ప్రాతినిథ్యం వహిస్తుండటంతోపాటు సీనియర్ ప్లేయర్ కావడం, టీమిండియా వైస్ కెప్టెన్ గా కూడా అనుభవం ఉండటంతో అతని వైపే ఢిల్లీ యాజమాన్యం మొగ్గు చూపే అవకాశముంది. ఇటీవల లిమిటెడ్ ఓవర్ ఫార్మాట్లో రాహుల్ కంటే కూడా అక్షరే ముందు వస్తుండటంతో అతనికే కెప్టెన్సీ పగ్గాలు చేపట్టే అవకాశముందని తెలుస్తోంది. ఇక రాహుల్ బ్యాటర్ గా అద్భుతంగా ఆడుతున్నప్పటికీ, అతనికి ఎక్కువ పర్సనల్ మైల్ స్టోన్స్ పై దృష్టి పెట్టి ఆడతాడనే విమర్శలు ఉన్నాయి. ముఖ్యంగా ఓపెనర్ గా పవర్ ప్లేలో నెమ్మదిగా ఆడటంపై కూడా అసంతృప్తి ఉంది. ఇక బ్యాటర్ గా కన్సిస్టెంట్ గా రాణిస్తున్నాడు. 2018-2024 వరకు ఏడు సీజన్లలో ఆరుసార్లు 500 పరుగులు సాధించాడు. ఇందులో నాలుగుసార్లు 600ం పరుగులు సాధించిన చరిత్ర ఉంది. 2023లో గాయం కారణంగా మాత్రమే 250ం పరుగులు మాత్రమే సాధించాడు. అయితే జట్టు కన్నా ఆరెంజ్ క్యాప్ సాధించడం కోసమే ఆడతాడనే అపవాదు రాహుల్ పై ఉంది. ఇక తనకు కెప్టెన్సీ అనుభవం కూడా బాగానే ఉంది. పంజాబ్ కింగ్స్, లక్నో సూపర్ జెయింట్స్ కు నాయకత్వం వహించాడు. రెండు సీజన్లలో లక్నోను ప్లే ఆఫ్స్ కు చేర్చాడు. అనుభవాన్ని పరిగణనలోకి తీసుకుంటే, రాహుల్ వైపే మొగ్గు చూపించే అవకాశముంది. జట్టు ఐపీఎల్ సన్నాహకాలు ప్రారంభమవుతున్నాయి. ఈనెల 17 నుంచి ఆటగాళ్ల టీమ్ తో కలవడం ప్రారంభమవుతుంది. ఆలోగా కెప్టెన్సీ నిర్ణయాన్ని ఫ్రాంచైజీ ప్రకటించే అవకాశముంది. అయితే ఈ టీమ్ స్క్వాడ్ రీత్యా విదేశీ ఆటగాళ్లను కెప్టెన్లుగా తీసుకునే అవకాశం ఉంది.

# ఐపీఎల్ మ్యాచ్‌లకు ఉప్పల్ స్టేడియం సిద్ధం



డా రంగంలో ఉర్రూతలూగించే ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) మ్యాచ్‌లు ప్రారంభమవుతుండగా.. ఈ కీలక మ్యాచ్‌లకు ఉప్పల్ స్టేడియం ముస్తాబవుతోంది. కొత్త తరహాలో రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం సిద్ధమైంది. గతంలో అసౌకర్యాలు.. మౌలిక సౌకర్యాలు కరువు.. సరైన వసతులు లేకపోవడంతో ప్రేక్షకులతోపాటు వీఐపీలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. క్రికెట్ ప్రపంచంలో ఉప్పల్ స్టేడియంపై తీవ్ర విమర్శలు వచ్చాయి. బీసీసీఐ రంగంలోకి స్టేడియాన్ని ఆధునీకరించింది. స్టేడియం రూపురేఖలు మారిపోతున్నాయి. హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియం రూ.5 కోట్ల వ్యయంతో సరికొత్తగా రూపుదిద్దుకుంటోంది. ఆధునీకరణ పనులు చకచకా జరుగుతున్నాయి. ఈ పనులను హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్‌మోహన్ రావు, బీసీసీఐ, ఎస్ఆర్‌హెచ్ ప్రతినిధులు మైదానం పనులను పరిశీలించారు. ఉప్పల్ స్టేడియం ఆధునీకరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సీఏ) అధ్యక్షుడు అర్శనపల్లి జగన్ మోహన్ రావు తెలిపారు. స్టేడియాన్ని బీసీసీఐ, ఎస్ఆర్‌హెచ్ ప్రతినిధులు మైదానాన్ని పరిశీలించారు. మరో పది రోజుల్లో తొలి ఐపీఎల్ మ్యాచ్ జరగనుండడంతో పనుల్లో వేగం పెంచాలని సిబ్బందిని ఆదేశించారు. స్టేడియం మొత్తం రంగులు వేస్తున్నామని, నార్త్ స్టాండ్స్‌లో కొత్త రెస్ట్ రూమ్స్ నిర్మిస్తున్నామని, క్రికెటర్ల డ్రెస్సింగ్ రూమ్స్, కార్పొరేట్ బాక్సుల్లో ఏసీలు, టైల్స్ మారుస్తున్నామని చెప్పారు. స్టేడియంకు కొత్త రూపు ఇచ్చేందుకు హెచ్‌సీఏ నుంచి సుమారు రూ.5 కోట్లు ఖర్చు చేస్తున్నామని, సీఎస్ఆర్ పథకం కింద ఎస్ఆర్‌హెచ్ కూడా సహకారం అందిస్తుందని జగన్ మోహన్ రావు తెలిపారు. జగన్ మోహన్ రావుతో పాటు బీసీసీఐ నుంచి వైభవ్, యువరాజ్, సన్‌రైజర్స్ హైదరాబాద్ యాజమాన్యం నుంచి శరవానణ్, రోహిత్ స్టేడియంలో జరుగుతున్న పనులను పరిశీలించారు.

# సోషల్ మీడియాలో ఘనమైన ఫాలోయింగ్

భారత క్రికెట్లో మాజీ కెప్టెన్లు ఎంఎస్ ధోనీ, విరాట్ కోహ్లీ, ప్రస్తుత వన్డే, టెస్టు కెప్టెన్ రోహిత్ శర్మకు కచ్చితంగా ప్రత్యేక స్థానం ఉంటుందనడంలో ఎలాంటి సందేహం లేదు. వీరు ముగ్గురు కలిసి ఎన్నో టోర్నీలు జట్టుకు గెలిపించారు. వీరి ముగ్గురి కలయికలో 2013 ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీని సాధించిన సంగతి తెలిసిందే. అలాగే జట్టు ప్రతిష్టాత్మక సాధించిన విజయాలైన 2007 టీ20 ప్రపంచకప్ లో ధోనీ, రోహిత్, 2011 వన్డే ప్రపంచకప్ లో ధోనీ, కోహ్లీ, 2024 టీ20 ప్రపంచకప్, 2025 ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలను సాధించడంతో రోహిత్, కోహ్లీలు కీలకపాత్ర పోషించిన సంగతి తెలిసిందే. అయితే ఈ ముగ్గురు తాజాగా ఒక అకేషన్ లో కనిపించనున్నారు. దానికి భారత విధ్వంసక వికెట్ కీపర్ రిషభ్ పంత్ కారణం కానున్నాడు. అతని చెల్లిలి పెళ్లి ఉత్తరాఖండ్ లోని ముస్సోరిలో జరుగనుంది. దీనికి ఈ దిగ్గజ త్రయం హాజరుకానున్నారు. పంత్ చెల్లెలు సాక్షి పంత్ కు సోషల్ మీడియాలో ఘనమైన ఫాలోయింగే ఉంది. తనను లక్షల్లో మంది ఫాలో అవుతున్నారు. పంత్ చెల్లెలు కావడంతోపాటు ట్రావెలాగ్, ట్రెండీ దుస్తులు ధరించడంతో యువతతోపాటు పలు వర్గాల ప్రజలు ఆమెను ఫాలో అవుతన్నారు. తన బాయ్ ఫ్రెండ్ అంకిత్ చౌదరీని పెళ్లి చేసుకోనుంది. ముస్సోరీలో రహస్యంగా జరిగే ఈ వేడుకకు ధోనీ, రోహిత్, కోహ్లీ హాజరయ్యే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఇక బిజినెస్ మేన్ అయిన అంకిత్ తో తొమ్మిదేళ్లుగా ప్రేమలో మునిగి పోయింది. గతేడాది జనవరిలో లండన్ లో వీళ్లిద్దరి ఎంగేజ్మెంట్ ఘనంగా జరిగింది. దీనికి ధోనీ కూడా హాజరయ్యాడు. ఈనెల 22 నుంచి ప్రారంభమవుతున్న ఐపీఎల్ 2025 కు పంత్ రెడీ అవుతున్నాడు. ఈ సీజన్ లో తను లక్నో సూపర్ జెయింట్స్ తరపున ప్రాతినిథ్యం వహిస్తున్నాడు. గతేడాది జరిగిన వేలంలో తనను రూ.27 కోట్లకు లక్నో కొనుగోలు చేసింది. టోర్నీ చరిత్రలో పంతే ఖరీదైన ప్లేయర్ కావడం విశేషం. తనను లక్నో కెప్టెన్ గా కూడా యాజమాన్యం నియమించింది. ఇక 2022 డిసెంబర్ లో ప్రాణాపాయ యాక్సిడెంట్ లో గాయపడిన పంత్.. తర్వాత కోలుకుని ఏడాది తర్వాత జట్టులోకి వచ్చాడు. ఆ తర్వాత టీ20 ప్రపంచకప్ గెలిచిన జట్టులో సభ్యునిగా ఉన్నాడు. అలాగే ఇటీవల భారత్ సాధించిన చాంపియన్స్ ట్రోఫీ బృందంలోనే తను మెంబర్ గా ఉన్నాడు. గతేడాది ఢిల్లీ క్యాపిటల్స్ కు కెప్టెన్సీ వహించిన పంత్.. ఈ ఏడాది లక్నోకు ఆడుతున్నాడు. ఇక ఈనెల 22 నుంచి ఐపీఎల్ 18వ సీజన్ ప్రారంభం కాబోతుంది. తొలి మ్యాచ్ లో డిఫెండింగ్ చాంపియన్ కోల్ కతా నైట్ రైడర్స్ తో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు తలపడనుంది. ఆ తర్వాతి రోజు సన్ రైజర్స్ హైదరాబాద్ తో రాజస్తాన్ రాయల్స్, ముంబై ఇండియన్స్ తో చెన్నై సూపర్ కింగ్స్ జట్లు అమీ తుమీ తేల్చుకోబోతున్నాయి. ఈ టోర్నీ మే25 వరకు జరగనుంది.



# పటిష్టంగా ముంబై ఇండియన్స్..




ఆరంభంలో ఇబ్బంది పడటం.. మధ్యలో పుంజుకోవడం.. చివర్లో చెలరేగి ఆడడం... ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్)లో ముంబై ఇండియన్స్ శైలి ఇది. ఆటలోనే కాదు టైటిల్స్ నెగ్గడంలోనూ ఆ జట్టు తీరు అదే. తొలి ఐదు సీజన్లలో ఒకేసారి ఫైనల్ వరకూ వచ్చిన ముంబై ఇండియన్స్.. తర్వాతి 8 సీజన్లలో ఏకంగా 5 టైటిల్స్ నెగ్గింది. ఈ ఐదు ట్రోఫీలు రోహిత్ శర్మ సారథ్యంలోనే రావడం విశేషం.అయితే ఐపీఎల్ 2022 మెగా వేలం తర్వాత ముంబై ఆధిపత్యానికి బ్రేక్ పడింది. దాంతో గత 3 సీజన్లలో ముంబై దారుణంగా విఫలమైంది. ఐపీఎల్ 2022 సీజన్‌లో అయితే పాయింట్స్ టేబుల్‌లో అట్టడుగు స్థానంలో నిలిచిన ముంబై ఇండియన్స్.. 2023లో మెరుగైన ప్రదర్శన చేసినా ప్లేఆఫ్స్‌కే పరిమితమైంది. కానీ గతేడాది పేలవ ప్రదర్శనతో అట్టడుగు స్థానంలో నిలిచింది.రోహిత్ శర్మను కాదని హార్దిక్ పాండ్యాకు సారథ్య బాధ్యతలు అప్పజెప్పడం ముంబై ఇండియన్స్ ఓటమికి కారణమైంది. అయినా హార్దిక్‌నే కెప్టెన్‌గా కొనసాగించింది. అయితే ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు కోర్ టీమ్‌ను అంటిపెట్టుకున్న ముంబై ఇండియన్స్.. వేలంలో జట్టుకు కావాల్సిన ఆటగాళ్లను కొనుగోలు చేసింది. భారత స్టార్ ఆటగాళ్లతోనే ముంబైకి సగం బలం రాగా.. బలహీనతలను వేలంలో అధిగమించింది. దాంతోనే పేపర్‌పై చాలా భీకరంగా కనబడుతోంది. మార్చి 23న చెన్నై వేదికగా చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగే తొలి మ్యాచ్‌తో ముంబై ఇండియన్స్ తమ టైటిల్ వేటను ప్రారంభించనుంది.రోహిత్ శర్మ, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా, జస్‌ప్రీత్ బుమ్రాలతో బలమైన కోర్ టీమ్‌జస్‌ప్రీత్ బుమ్రా, దీపక్ చాహర్, ట్రెంట్ బౌల్ట్‌లతో పటిష్టంగా ఉన్న పేస్ విభాగంస్పెషలిస్ట్ స్పిన్ ఆల్‌రౌండర్‌గా మిచెల్ సాంట్నర్ ఉండటంవిల్ జాక్స్, ర్యాన్ రికెల్టన్ వంటి విధ్వంసకర బ్యాటర్లు ఉండటంస్పెషలిస్ట్ ఇండియన్ స్పిన్నర్ లేకపోవడం. కర్ణ్ శర్మపై నమ్మకం ఉంచలేని పరిస్థితి.మిచెల్ సాంట్నర్‌కు ఐపీఎల్ ఆడిన అనుభవం పెద్దగా లేకపోవడంజస్‌ప్రీత్ బుమ్రాకు ఫిట్‌నెస్ సమస్యలుఓవర్‌సీస్ ఆటగాళ్ల కుదింపుబ్యాకప్ ఇండియన్ పేసర్లు, బ్యాటర్లు లేకపోవడం విల్ జాక్స్, రోహిత్ శర్మ ఓపెనర్లుగా బరిలోకి దిగే అవకాశం ఉంది. తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా మిడిలార్డర్‌లో ఆడనుండగా.. రాబిన్ మింజ్ వికెట్ కీపర్‌గా బరిలోకి దిగనున్నాడు. అల్లా గజన్‌ఫర్, ట్రెంట్ బౌల్ట్ స్పిన్నర్లుగా ఆడనుండగా.. దీపక్ చాహర్, జస్‌ప్రీత్ బుమ్రా, ట్రెంట్ బౌల్ట్ పేస్ విభాగాన్ని నడిపించనున్నారు. నమన్ ధీర్, కర్ణ్ శర్మ, గజన్‌ఫర్‌లను ఇంపాక్ట్ ప్లేయర్‌గా ఆడించవచ్చు. ర్యాన్ రికెల్టన్‌కు తుది జట్టులో అవకాశం ఇవ్వాలనుకుంటే విల్ జాక్స్ మిడిలార్డర్‌లో ఆడనున్నాడు. అప్పుడు గజన్‌ఫర్ బెంచ్‌కు పరిమితమవుతాడు.ముంబై ఇండియన్స్ తుది జట్టు(అంచనా)విల్ జాక్స్/ర్యాన్ రికెల్టన్, రోహిత్ శర్మ, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా (కెప్టెన్), రాబిన్ మింజ్ (కీపర్), మిచెల్ సాంట్నర్, అల్లా ఘజన్‌ఫర్, ట్రెంట్ బౌల్ట్, దీక్ చాహర్, జస్ప్రీత్ బుమ్రా.ఇంపాక్ట్ ప్లేయర్స్: కర్ణ్ శర్మ, నమన్‌ధీర్, గజన్‌ఫర్‌ముంబై ఇండియన్స్ పూర్తి జట్టు:హార్దిక్ పాండ్యా, రోహిత్ శర్మ, జస్‌ప్రీత్ బుమ్రా, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, నమన్ ధీర్, రాబిన్ మింజ్, కర్ణ్ శర్మ, ట్రెంట్ బౌల్ట్, ర్యాన్ రికెల్టన్, దీపక్ చాహర్, అల్లా గజన్‌ఫర్, విల్ జాక్స్, అశ్వని కుమార్, మిచెల్ సాంట్నర్, రీస్ టోప్లీ, క్రిష్ణన్ శ్రీజిత్, రాజ్ బవా, సత్యనారాయణ రాజు, అర్జున్ టెండూల్కర్, లిజాడ్ విలియమ్స్, విగ్నేష్ పుతుర్.

# ఫైనల్? మ్యాచ్ రికార్డ్ స్థాయి వ్యూవర్?షిప్



2025 ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ టోర్నమెంట్ రికార్డులు సృష్టించింది. రీసెంట్?గా జరిగిన ఫైనల్ భారత్- న్యూజిలాండ్ ఫైనల్? మ్యాచ్? రికార్డ్ స్థాయి వ్యూవర్?షిప్ సంపాదించింది. ఈ మ్యాచ్?కు 90 కోట్లకుపైగా వ్యూస్ వచ్చాయి. ఏక కాలంలో 6.1 కోట్ల మంది వీక్షించారు. తాజాగా టోర్నీ మొత్తం వ్యూవర్?షిప్ వివరాలు బయటకు వచ్చాయి. ఈ టోర్నీకి ఏకంగా భారత్, చైనా జనాభా కంటే అత్యధిక వ్యూస్ వచ్చాయి. ఫిబ్రవరి 19న ప్రారంభమైన ఛాంపియన్స్ ట్రోఫీ మార్చి 09న దిగ్విజయంగా ముగిసింది. ప్రతీ మ్యాచ్? ఉత్కంఠ భరితంగా ఉండడం వల్ల టోర్నీకి భారీ స్థాయిలో ప్రేక్షకుల అదరణ దక్కింది. ఈ మ్యాచ్?లన్నింటినీ జియోస్టార్ లైవ్ స్ట్రీమింగ్ అందించింది. ఈ క్రమంలో టోర్నీ మొత్తానికి 540.3 కోట్ల వ్యూస్ వచ్చినట్లు జియోహాట్‌స్టార్ డిజిటల్ సీఈవో కిరణ్ మణి తాజాగా వెల్లడించారు. అందులో 11వేల కోట్ల నిమిషాల వాచ్?టైమ్? నమోదైంది. కాగా, ఏక కాలంలో అత్యధికంగా ఒకేసారి 6.2 కోట్ల మంది వీక్షించారు. 'ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీకి భారీ ప్రేక్షకాదరణ దక్కింది. కోట్ల మంది చూసే అవకాశం వచ్చింది. భారత్- ఆస్ట్రేలియా మ్యాచ్ సందర్భంగా ఒక్క రోజులోనే అత్యధిక సబ్‌స్క్రిప్షన్లను సాధించాం' అని సబ్‌స్క్రిప్షన్ల గురించి? కిరణ్ వెల్లడించారు. హిందీ మాట్లాడే ప్రాంతాల నుంచే 38 శాతం లైవ్ స్ట్రీమింగ్ వ్యూస్ వచ్చినట్లు ఇంకో ప్రకటనలో పేర్కొన్నారు. ఉత్తర్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, మహారాష్ట్ర, గోవా, పంజాబ్, హరియాణా రాష్ట్రాల నుంచి భారీగా వ్యూస్ వచ్చాయి. తొలిసారి ఐసీసీ ఈవెంట్‌ను బ్రాడ్‌కాస్టింగ్ చేసిన జియో హాట్‌స్టార్ 9 ప్రాంతీయ భాషల్లో కామెంటేటరీని అందుబాటులోకి తీసుకొచ్చింది.

# సప్తగిరి పెళ్లికాని ప్రసాద్..




టాలీవుడ్‌లో కామెడీ బ్యాక్ డ్రాప్ లో తెరకెక్కిన సినిమాలకు ఎల్లప్పుడూ డిమాండ్ ఉంటుంది. ఇక అలాంటి జానర్‌లో మంచి కామెడీ టైమింగ్ ఉన్న సప్తగిరి ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం పెళ్లికాని ప్రసాద్. ఎప్పుడూ వెండితెరపై నవ్వులు పూయించే అతను, ఈసారి హీరోగా తనదైన స్టైల్‌లో ఫుల్ ఎంటర్టైన్మెంట్ అందించేందుకు సిద్ధమవుతున్నాడు. మార్చి 21న థియేటర్లలో ప్రేక్షకులను అలరించబోతున్న ఈ సినిమాకు అభిలాష్ రెడ్డి గోపిడి దర్శకత్వం వహించారు. ఇక లేటెస్ట్ గా విడుదలైన ట్రైలర్ సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది.ట్రైలర్ చూస్తే సినిమా ప్రధానంగా హీరోకు పెళ్లి కావట్లేదు అనే సున్నితమైన అంశాన్ని కామెడీగా చూపించబోతున్నట్లు కనిపిస్తోంది. 36 ఏళ్ల వయసులోనూ పెళ్లి కాకుండా మిగిలిపోయిన ఓ వ్యక్తి జీవితంలో ఎదురయ్యే పరిస్థితులను ఎంటర్టైన్మెంట్ గా రూపొందించారని అనిపిస్తోంది. పెళ్లి ఆలస్యం అవుతున్నప్పుడు కుటుంబ సభ్యులు చెప్పే మాటలు, సమాజం చూపే ప్రెజర్, పెళ్లి విషయంలో వచ్చే ఆశలు, భయాలు అన్నీ ట్రైలర్‌లోనే చూపించారు.ముఖ్యంగా సప్తగిరి నటన ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించేలా ఉంది. సినిమాలో కామెడీ మాత్రమే కాదు, కొంతవరకు సోషల్ సబ్జెక్ట్‌ను కూడా టచ్ చేశారు. పెళ్లి అనే అంశాన్ని చాలా మందిని ప్రభావితం చేసేలా కథను మలిచిన విధానం ఆసక్తిని రేకెత్తిస్తోంది. అలాగే, వధువు కుటుంబం వారి అంచనాలు, పెళ్లి సంబంధంలో తీసుకునే డిమాండ్లు వంటి అంశాలను చాలా హాస్యంగా ప్రెజెంట్ చేశారు.టెక్నికల్‌గా కూడా సినిమా ఆకట్టుకునేలా ఉంది. సుజాత సిద్ధార్థ్ సినిమాటోగ్రఫీ సినిమా టోన్‌కి బాగా నప్పింది. కామెడీ సినిమాలకు ముఖ్యంగా బ్యాగ్రౌండ్ స్కోర్ చాలా ముఖ్యం. ఈ విషయాన్ని గమనించి, శేఖర్ చంద్ర అదిరిపోయే సంగీతాన్ని అందించినట్లు ట్రైలర్‌లోనే అనిపిస్తోంది. ఎడిటింగ్ కూడా చాలా క్రిస్ప్‌గా ఉండేలా అనిపిస్తోంది. సినిమాకు సంబంధించిన విజువల్స్, నేపథ్య సంగీతం, డైలాగ్స్ అన్నీ కలిసి హిట్ గ్యారంటీ అనేలా ఉన్నాయి.


# కాలేజ్ రోజుల్లో ఎన్నో లవ్ ప్రపోజల్స్

టాలీవుడ్ హీరో నాగ చైతన్య, హీరోయిన్ శోభితా ధూళిపాళ ఎప్పట్నుంచో ప్రేమలో ఉన్నారని వార్తలొచ్చాయి. కానీ అప్పుడు మాత్రం తమ మధ్య ఎలాంటి బంధం లేదని చెప్తూ తమ ప్రేమను రహస్యంగానే ఉంచారు. మొత్తానికి గతేడాది డిసెంబర్ లో ఈ ప్రేమికులు ఇరు కుటుంబాలను ఒప్పించి, పెద్దల అంగీకారంతో పెళ్లి చేసుకుని ఒకటైన విషయం తెలిసిందే. నాగ చైతన్య శోభిత కంటే ముందు సినీ తార సమంతను ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. కానీ వ్యక్తిగత మనస్పర్థల వల్ల పరస్పర అంగీకారంతో చై, సమంతలు విడాకులు తీసుకున్నారు. విడాకులు తీసుకున్న తర్వాత నుంచి చైతన్య, శోభితతో ప్రేమలో ఉన్నాడు. అయితే శోభిత, చైతన్య కంటే ముందు ఓ వ్యక్తిని ప్రేమించిందట. ఈ విషయాన్ని స్వయంగా శోభితానే ఓ ఇంటర్వ్యూలో వెల్లడించింది. తన స్కూల్ డేస్ లో శోభిత ఓ అబ్బాయిని ఇష్టపడిందట. కానీ ఆ అబ్బాయి మాత్రం అసలు శోభిత వైపే చూసేవాడు కాదట. అతని బిహేవియర్ చూసి తనకు చాలా బాధేసేదని చెప్పిన శోభిత, అతని చూపు తన వైపు తిప్పుకునేందుకు స్కూల్ లో వ్యాస రచన లాంటి పోటీలపై ఫోకస్ చేశానని తెలిపింది. ఆ పోటీల్లో టాపర్ గా నిలిస్తే అయినా ఆ అబ్బాయి తన వైపు చూస్తాడనుకుని ఆశతో శోభిత వాటిపై ఫోకస్ పెట్టిందట. అలా వాటిపై ఫోకస్ చేసే టైమ్ లో అతని గురించి పట్టించుకోవడం పూర్తిగా మానేశానని, క్రమంగా తన మెచ్యూరిటీ లెవెల్స్ పెరిగాయని శోభిత తెలిపింది. కాలేజ్ రోజుల్లో తనకు ఎన్నో లవ్ ప్రపోజల్స్ వచ్చాయని చెప్పిన శోభిత, తాను కూడా కొన్ని లెటర్స్ రాశానని చెప్పింది. అయితే అబ్బాయిల విషయంలో తన అభిరుచి అసలు బావుండేది కాదని చెప్పిన శోభిత మొత్తానికి అక్కినేని రాకుమారుడైన నాగ చైతన్యను పెళ్లాడి తన టేస్ట్ బెస్ట్ అని ప్రూవ్ చేసుకుంది. గతంలో మేజర్, గూఢచారి, కల్కి సినిమాల్లో మెప్పించిన శోభితా బాలీవుడ్ లో పలు సినిమాల్లో నటించింది. ప్రస్తుతం శోభిత గూఢచారి2లో నటిస్తోంది




# రోషన్ 'ఛాంపియన్' గ్లింప్స్..

టాలీవుడ్ యంగ్ హీరో రోషన్ తన మూడో చిత్రంగా 'ఛాంపియన్' అనే ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌లో నటిస్తున్నాడు. వైజయంతీ మూవీస్, స్వప్న సినిమాస్, జీ స్టూడియోస్ సమర్పణలో వస్తున్న ఈ చిత్రం స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కుతోంది. ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహిస్తుండగా, మిక్కీ జే మేయర్ సంగీతాన్ని అందిస్తున్నాడు. రోషన్ పుట్టినరోజు సందర్భంగా 'ఛాంపియన్' గ్లింప్స్‌ను విడుదల చేయగా, ఇది సినిమాపై అంచనాలను రెట్టింపు చేసింది. గ్లింప్స్‌లో బాల్ తన్నే షాట్‌తోనే కథలోని ప్రధాన విషయాన్ని హింట్ ఇచ్చారు. మట్టిలో తడిసిన రక్తపు కాళ్లతో బాల్‌ను తన్నుతున్న హీరో.. ఆ క్షణంలోనే ఒక విప్లవం మొదలైనట్టు అనిపిస్తోంది. హార్స్ రైడింగ్, అధికారుల బ్యాక్‌డ్రాప్.. ఇది కేవలం ఫుట్‌బాల్ గేమ్ మాత్రమే కాదని, పాత కాలం నాటి ఏదో గొప్ప విషయాన్ని హైలెట్ చేయనున్నట్లు అర్థమవుతుంది. కొంత మంది గుఱ్ఱస్వారులు ముందుకు దూసుకెళ్తున్న సన్నివేశం ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ షాట్ చూస్తుంటే, బ్రిటిష్ కాలం నాటి కథ అనిపిస్తోంది. రోషన్ లుక్ రఫ్ అండ్ టఫ్‌గా ఉండగా, అతని హావభావాలు గట్టిగా పోరాడే ఒక ఫైటర్‌ను గుర్తు చేస్తున్నాయి. టీజర్‌లో మరో హైలైట్ హీరో దూకుడు.. కాలితో తన్నుతూ వెళ్లే స్టంట్ ఒక పవర్‌ఫుల్ సీన్‌లా నిలిచింది. రోషన్ ఇప్పటి వరకు చేసిన పాత్రలకు పూర్తిగా భిన్నంగా ఇందులో కనిపిస్తున్నాడు. అతని హావభావాలు మ్యూజిక్, విజువల్స్‌కి పూర్తిగా సరిపోవడం స్పష్టంగా కనిపిస్తోంది. మిక్కీ జే మేయర్ సంగీతం ఈ గ్లింప్స్‌లో మరో ప్లస్. బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ కథనం ఎమోషన్‌ను మలచడానికి బాగా ఉపయోగపడేలా ఉంది. విజువల్స్‌కు తగ్గట్టుగా సౌండ్ డిజైన్, గ్రాండియర్ లుక్ సినిమాకు అదనపు ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఇదే విధంగా ఫుల్ లెంగ్త్ టీజర్ కూడా భారీగా ఉంటుందని ఈ చిన్న వీడియో ద్వారా అర్థమవుతోంది. ఫుట్‌బాల్ మాత్రమే కాదు, ఈ గేమ్ వెనుక ఉన్న కథ, హీరో పాత్ర, దేశభక్తితో కూడిన పోరాటం ఎలా ఉంటుందనేది త్వరలో క్లారిటీ రానుంది. మొత్తానికి 'ఛాంపియన్' గ్లింప్స్ ద్వారా ఈ సినిమా ప్రేక్షకుల్లో సరికొత్త ఆసక్తిని కలిగించిందనే చెప్పాలి.





# ఆకలితో రోడ్లపై తిరిగిన రోజులున్నాయ్: దర్శకుడు వంశీ



ఒక 'సితార' .. ఒక 'అన్వేషణ' .. ఒక 'లేడీస్ టైలర్' వంటి సినిమాలను ప్రేక్షకులు ఇప్పటికీ మరిచిపోలేదు. అందుకు కారణం వంశీ దర్శక ప్రతిభ అని చెప్పక తప్పదు. తక్కువ బడ్జెట్ లో నిర్మించిన ఆ సినిమాలు కథాకథనాల పరంగానే కాదు, మ్యూజికల్ హిట్ గా కూడా నిలిచాయి. తన కథలను .. పాటలను గోదావరి తీరంలో పరిగెత్తించిన వంశీని ఆ సినిమాలు ఒక ప్రత్యేకమైన స్థానంలో నిలబెట్టాయి. అలాంటి వంశీ ఇండస్ట్రీకి వచ్చి 50 ఏళ్లను పూర్తి చేసుకున్నారు. తాజాగా ఆయన ఏబీఎన్ వారికి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, తనకి సంబంధించిన అనేక విషయాలను గురించి ప్రస్తావించారు. "నా 50 ఏళ్ల కెరియర్ ను గురించి తలచుకుంటే, ఎలా మొదలైంది .. ఎలాంటి మలుపులు తిరిగింది నా కళ్లముందు కదులుతూ ఉంది. బ్రహ్మచారిగా ఉన్నప్పుడు కోడంబాకం రోడ్లపై ఆకలితో ఎలా తిరిగాననేది నాకు గుర్తుంది" అని అన్నారు. "నేను చేసిన సినిమాలలో 'సితార' నాకు మంచిపేరు తెచ్చిపెట్టింది. అలాంటి ఒక గొప్పకథ దగ్గర ఉంది. గతంలో నాతో హిట్ సినిమాలు చేసిన ఒక నిర్మాతకు ఆ కథను వినిపించాను. వాళ్లకు ఆ కథ చాలా బాగా నచ్చింది. మంచి హ్యూమర్ .. గొప్ప గొప్ప విజువల్స్ .. చక్కని సంగీతానికి అవకాశం ఉన్న కథ అది. ఆ కథను సినిమాగా చేస్తే తప్పకుండా మరో అద్భుతమవుతుందనే నమ్మకం ఉంది" అని అన్నారు. మరి ఆ ప్రాజెక్టు ఎప్పుడు పట్టాలెక్కుతుందనేది చూడాలి.

# శ్రియా వయసు తగ్గుతుందా ఏంటి?



2001లో 'ఇష్టం' సినిమాతో టాలీవుడ్‌లో శ్రియా సరన్ అడుగు పెట్టింది. మొదటి సినిమానే భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. అంతే కాకుండా నటనకు ఆస్కారం ఉన్న పాత్ర చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. ఇష్టం సినిమాతో టాలీవుడ్‌లో జెండా పాతిన శ్రియా వెనక్కి తిరిగి చూసుకునే అవకాశం రాలేదు. ఇష్టం సినిమా సూపర్ హిట్ కావడంతో వెంటనే స్టార్ హీరో నాగార్జున సినిమాలో నటించే అవకాశం దక్కించుకుంది. అప్పట్లో నాగార్జున సినిమాలో నటించే అవకాశం రావడం అనేది స్టార్ హీరోయిన్ కావడానికి దారి వంటిది అంటారు. అలా నాగార్జున నటించిన సంతోషం సినిమాలో సెకండ్ హీరోయిన్‌గా నటించినప్పటికీ ఎక్కువ గుర్తింపు ఈమెకే లభించింది. నాగార్జునతో సినిమా తర్వాత మరోసారి బాలకృష్ణతో సినిమాలో నటించింది. బాలకృష్ణ సూపర్ హిట్ బ్లాక్ బస్టర్ చెన్నకేశవ రెడ్డి సినిమాలో శ్రియా నటించింది. ఆ తర్వాత తరుణ్‌తో నువ్వే నువ్వే, ఉదయ్ కిరణ్ తో నీకు నేను నాకు నువ్వు, మెగాస్టార్ చిరంజీవితో ఠాగూర్ సినిమాలు చేసింది. ఇండస్ట్రీలో అడుగు పెట్టినప్పటి నుంచి వరుసగా మూడు సంవత్సరాలు వరుస విజయాలను సొంతం చేసుకుంది. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా అర డజను సినిమాలు వరుసగా ఈమెకు సక్సెస్‌ను తెచ్చి పెట్టడంతో దాదాపు రెండు దశాబ్దాల పాటు సినిమా ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్‌గా నిలిచింది. తెలుగులోనే కాకుండా హిందీ, తమిళ్, ఇంగ్లీష్ సినిమాలోనూ శ్రియా నటించిన విషయం తెల్సిందే.



# రాజా సాబ్ ఆడియన్స్ కు రేర్ ఎక్స్ పీరియన్స్..

రెబల్ స్టార్ ప్రభాస్ మారుతి కాంబినేషన్ లో వస్తున్న సినిమా రాజా సాబ్. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తున్న ఈ సినిమాలో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్ హీరోయిన్ గా నటిస్తున్నారు. ఈ సినిమాకు థమన్ మ్యూజిక్ అందిస్తున్నారు. థ్రిల్లర్ జోనర్ లో వస్తున్న ఈ సినిమా విషయంలో మేకర్స్ ప్లానింగ్ అంతా ఒక రేంజ్ లో ఉంది. ఐతే స్టార్ సినిమాల్లో థ్రిల్లర్ జోనర్ సినిమాలు చాలా అరుదు. అందులోనూ ప్రభాస్ లాంటి స్టార్ తో ఇలాంటి అటెంప్ట్ నెవర్ బిఫోర్ అని చెప్పొచ్చు. ఇప్పటివరకు రాజా సాబ్ సినిమా నుంచి కేవలం ప్రభాస్ ఎంట్రీ తో పాటు మోషన్ పోస్టర్ మాత్రమే వచ్చాయి. సినిమా నుంచి టీజర్ కోసం ఫ్యాన్స్ ఎంతగానో ఎదురుచూస్తున్నారు. ఐతే రాజా సాబ్ సినిమా నుంచి లేటెస్ట్ గా వస్తున్న టాక్ ఏంటంటే ఇది ఆడియన్స్ కు ఒక రేర్ ఎక్స్ పీరియన్స్ అందిస్తుందని అంటున్నారు. రెగ్యులర్ థ్రిల్లర్ కథలు, సినిమాలకు భిన్నంగా ఈ సినిమా నెక్స్ట్ లెవెల్ లో ఉండబోతుందని తెలుస్తుంది. థ్రిల్లర్ సినిమా అనగానే భయ పెట్టడం నవ్వించడం ఉంటాయి ఐతే ఈ సినిమాలో ఆ రెండిటితో పాటు ఆడియన్స్ కు ఒక కొత్త ఎక్స్ పీరియన్స్ కూడా ఫీల్ అయ్యే ఛాన్స్ ఉంటుందట. పాన్ ఇండియాలో భారీ క్రేజ్ ఉన్న ప్రభాస్ ఇలాంటి కథను ఎంపిక చేసుకోవడమే పెద్ద సాహసం అనిపించేలా ఈ సినిమా ఉంటుందని తెలుస్తుంది. సినిమాను అసలైతే ఈ సమ్మర్ కి తీసుకు రావాలని అనుకున్నారు కానీ కుదరలేదు.